
16వ పేజీలో...

గొంతెండుతున్న..

# గిరిజనం

**పేరుకే మిషన్ భగీరధ పథకం**

**అలంకార ప్రాయంగానే మంచినీటి ట్యాంకులు**

**పనిచేయని చేతిపంపులు**

**పట్టించుకోని మిషన్ భగీరధ అధికారులు**

చర్ల ,జూన్ 16,( ప్రభాతవార్త)

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 17, జూన్ 2025 16 పేజీలు




## లాభసాటి పంటల సాగుపై రైతులు..

# దృష్టి సారించాలి

సీఎం రేవంత్ రెడ్డి

16 లో..

ఖమ్మం బ్యూరో, జూన్ 16: ప్రభాతవార్త :లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి హాజరయ్యారు.ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికల్లో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు.

**సంవత్సరంన్నర కాలంలో రైతుల సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం**

**నేటి నుండి 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ**

**రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్**


2వ పేజీలో...

## పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

**రాబోయే మూడేమూడేళ్ళ లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తాం**

**అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించే బాధ్యత నాదే**

**రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి**

నేలకొండపల్లి జూన్ 16 ప్రభాతవార్త


2వ పేజీలో...






# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

నేలకొండపల్లి జూన్ 16 ప్రభాతవార్త



రాష్ట్రంలో పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాబోయే మూడేళ్ళలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తామని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఇల్లు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వమని ఆయన చెప్పారు. సోమవారం గువ్వలగూడెం గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే కోరట్లగూడెం గ్రామంలో షుగర్ ఫ్యాక్టరీ రోడ్డు నుంచి పాత కోరట్లగూడెం వరకు రూ.2 కోట్ల 50 మూటాపురం నుండి జీళ్లచెరువు ఆర్ అండ్ బి రోడ్డు వరకు 4 కోట్ల 40 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. గువ్వల గూడెం లో లబ్ధిదారుని ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం పేదవాడి కన్నీరు తుడిచే విధంగా, పేదవాడికి అండగా, పేదవాడికి సహాయం చేసే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకొని రావడం జరిగిందని వివిద ప్రభత్వ పథకాలను ఆయన వివరించి చెప్పారు.ఉగాది నుండి పేదలకు సన్న రకం బియ్యంను ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత గా నాలుగున్నర లక్షల ఇళ్ళు 22 వేల 500 కోట్ల రూపాయలతో అద్భుతంగా ప్రతి నియోజక వర్గానికి 3 వేల 500 ఇల్లు ఇచ్చామని ఆయన చెప్పారు. గ్రామాలలో ఇల్లు ఇవ్వాల్సి న అర్హులైన వాళ్ళు మిగిలి ఉన్నారని, వారికి ఇల్లు రాలేదని బాధపడాల్సి న అవసరం లేదని, రాబోయే మూడున్నర సంవత్స రాలలో నాలుగున్నర లక్షలతో కలిపి 20 లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టాలన్నదే మన ప్రభుత్వం యొక్క ఆలోచనని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మావిడి వెంకన్న, జెరిపోతుల సత్యనారాయణ, మేళ్లచెరువు నాగేశ్వరరావు, బచ్చల కూరి నాగరాజు, కొత్తపల్లి సుబ్బయ్య, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, వేగినాటి లక్ష్మీ ్మ నరసయ్య, కొమ్మూరి నరేష్, మీసా ముత్తయ్య, మీసా నాగేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు, గుడిమళ్ల మధు బొల్లినేని వెంకటేశ్వర్లు, గుడిబోయిన వెంకటేశ్వర్లు వివిద ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ఏడు రోజుల్లో పూర్తి**

**ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో బఫర్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు సేకరణ**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించాలి**

**ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం బ్యూరో జూన్ 16, ప్రభాతవార్త :

పేదల సొంతింటి ఆకాంక్ష నెరవేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలం, గ్రామానికి మొదటి విడతలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ప్రకారం, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ కమీటిలను ఫాలో అప్ అవుతూ, బఫర్ సంఖ్యతో కలిపి లబ్ధిదారుల జాబితా తెప్పించుకోవాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన జాబితాను మరోసారి ధృవీకరణ చేసి ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక, ప్రొసిడింగ్స్ పంపిణీ ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మంత్రుల ఆదేశాల మేరకు 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లకు లబ్దిదారుల ఎంపికతో పాటు లబ్ధిదారుల వివరాలు సేకరించి బఫర్ జాబితా రూపొందించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రిపోర్ట్ అందించాలని అన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ సిస్టం ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. అర్హులైన నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు చేరాలని, గతంలో లబ్ధిదారులను కేటాయించని వాటికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ నుంచి లిస్ట్ తీసుకుని అధికారులు వెరిఫై చేసి లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో నిర్మాణం పురోగతిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వీటిని సొంత భూమి లేని నిరుపేదలకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల క్రింద నిధులు మంజూరు చేసి పూర్తి చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో జడ్పి సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు జి. నరసింహరావు, ఎల్. రాజేందర్, అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు రాజకీయ కక్షే

**- మాజీ మంత్రి వనమా**

**- మద్దతుగా వనమా రాఘవ ఆధ్వర్యంలో ప్రదర్శనగా తెలంగాణ భవన్ చేరుకున్న బీఆర్ఎస్ శ్రేణులు**

కొత్తగూడెం టౌన్, జూన్ 16 - ప్రభాతవార్త:





వనమా రాఘవేందర్ కేటీఆర్ కు మద్దతుగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌కు మాజీ మంత్రి వనమా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో మద్దతుగా పాల్గొన్నారు. పరిపాలనలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ కావాలనే ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసుల్లో ఇరికించి విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు కేసులో మళ్లీ కేటీఆర్‌కు తిదితీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ సర్కార్ 18నెలలుగా రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలు ఇంకా అమలు కాలేవని వాటిని ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్ మీద ఇలా రాజకీయ కక్ష్యలో భాగంగా నోటీసులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ సర్కార్ కు ప్రజల్లో ఉన్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నారని తెలిపారు. పదే పదే కేటీఆర్ ను లక్ష్యంగా చేసుకొని నోటీసులు ఇవ్వడం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసిన చర్య అని దుయ్యబట్టారు. మళ్లీ అదే విషయంపై పదే పదే నోటీసులు ఇచ్చి వేధింపులకు గురిచేయ్యాలని చూస్తే యావత్ తెలంగాణ సమాజం ఊరుకోదన్నారు. నోటీసులు ఇచ్చి విచారణ పేరుతో కేటీఆర్‌పై ప్రజల్లో అపోహలు సృష్టించాలనే కుట్రకు కాంగ్రెస్ తెర లేపిందన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి మరల్చేందుకు రాజకీయంగా ప్రత్యర్థులపై కుట్రలు చేస్తూ నిరుద్యోగం, ఇచ్చిన హామీల అమలులో విఫలం వంటి అంశాలనుంచి దృష్టి మళ్లించడమే దీని వెనుక అసలైన ఉద్దేశమన్నారు.ఈనెల 2021 తేదిల్లో ఇంగ్లాండ్‌లోని ఆక్స్ ఫర్డ్ యూనివర్సి టీలో జరుగనున్న ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం నిర్వహించే సదస్సు లో ముఖ్యవక్తగా కేటీఆర్‌ను ఆహ్వానించడంతో రేవంత్ రెడ్డికి కండ్లు మండుతున్నాయని దుయ్యబట్టారు. అందుకే ఇలా నోటీసులు పేరుతో రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు.ఫార్ములా ఈ రేసు మీద దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వారు హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ అందాల పోటీలకు రాష్ట్ర ఖజానా నుంచి రూ. 300 కోట్లు ఖర్చుపెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఈవెంట్ వల్ల రాష్ట్రానికి ఏం ప్రయోజనమని అడిగారు.

# బార్ అసోసియేషన్ సంతాపం

కొత్తగూడెం లీగల్, జూన్ 16 - ప్రభాతవార్త:

ఆదివారం దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన విషాదకర ఘటనల్లో పలువురు అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలపై కొత్తగూడెం బార్ అసోసియేషన్ తరఫున గాఢ సంతాపం తెలియజేసింది. ఈ నేపథ్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో అత్యవసరంగా సమావేశమై, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మోనం పాటించారు.ఈ కార్యక్రమం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ నేతృత్వంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ, “మరణం ఎప్పుడు, ఎక్కడ, ఎలాంటి పరిస్థితుల్లో సంభవిస్తుందో మనకు తెలియదు. ఈ తరహా విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. సంబంధిత ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు న్యాయమైన ఆర్థిక, మానసిక సహాయాన్ని అందించాలి“ అని పేర్కొన్నారు.ఈ సంతాప సభలో బార్ ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు ఉప్పు అరుణ్, మాలోత్ ప్రసాద్, అడపాల పార్వతి, కె. చిన్నికృష్ణ, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆడెపు రామారావు మృతి కార్మిక వర్గానికి తీవ్రమైన లోటు

## - టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.రామయ్య

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 16 ప్రభాతవార్త:**



నిత్యం కార్మికుల వెంట ఉండి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తపనపడే కామ్రేడ్ రామారావు చనిపోయి నేటికీ మూడు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మూడవ వర్ధంతిని సోమవారం ఖమ్మం నగరంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో హమాలీ కార్మికులతోఘనంగా నివాళులర్పించారు. అనంతరం జి రామయ్య పాల్గొని మాట్లాడుతూ.. హమాలి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పనిచేస్తూ టియుసి ఐ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించిన కామ్రేడ్ రామారావు లేని లోటు కార్మిక వర్గానికి పరిముఖ్యంగా టి యు సి ఐ సంఘానికి తీవ్రమైన లోటు అని వారు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఏదేమైనాప్పటికీ మనిషి పుట్టడం గిట్టడం అనేది ప్రకృతి సహజం అయిన రామారావు తన కుటుంబ సమస్యలు బంధుత్వ సమస్యల కన్నా ప్రజా సమస్యల పైన కార్మిక సమస్యల పైన దృష్టి పెట్టి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే వ్యక్తి అలాంటి రామారావు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన రామారావు ఆశయాల కోసం లక్ష్యాల కోసం కార్మికులుగా మనం వంతు కృషి చేయాలని కార్మిక సమస్యల పరిష్కారం కోసం పోరాడినప్పుడు మాత్రమే రామారావుకు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని రామయ్య అన్నారు ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ కొయ్యల శ్రీనివాసు టి యు సి ఐ జిల్లా నాయకులు కంకణాల శ్రీను తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బొమ్మ కంటి రమేష్ శ్రీను చంద్రం హరీష్ వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 16 ప్రభాతవార్త:**



ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించిన మున్సి పల్ కమిషనర్ ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుల వారితో మాట్లాడుతూ వారు ఎక్కడెక్కడ నుంచి వచ్చారు ఏ సమస్య గురించి వచ్చారనేది వారితో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి సమస్యను అధికారులకు వివరించి అట్టి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు15 డివిజన్ నుంచి గుంటూరు అజిత వెలుగుమట్లలో తమ ప్లాట్ కి ఆనుకొని నిర్మాణం జరుగుతున్నటువంటి వ్యక్తి తమ ప్లాట్ లోకి వచ్చి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని కంప్లైంట్ ఇవ్వగా సమస్యను ఏమిటో చూడాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది32 వ డివిజన్ నుంచి దేవరశెట్టి అశోక్ అనేద దరఖాస్తుదారుడు ఇల్లు కొనుగోలు చేశాం ఇంటి పన్ను మా పేరు మీదకు వస్తుంది కానీ పంపు పన్ను నా పేరు మీదకు మారలేదని అర్జీ ఇవ్వగా ఆ కంప్లైంట్ పరిశీలించాలని ఆరోను అందజేశారు. 27 డివిజన్ రామచంద్ర నగర్ రోడ్ నెంబర్ 10 నుంచి గోపాలరావు అనే అర్జీదారుడు తమ ఇంటి మా రోడ్డు రోడ్డు మొత్తానికి వాటర్ కనెక్షన్ లేదు తాగునీటి కోసం వాటర్ కనెక్షన్ ఇవ్వాలని అర్జీ ఇవ్వగా నిని కి అందజేసి ఆ సమస్య ఏంటో చూసి పరిష్కరించాలని అన్నారు 3 డివిజన్ చిత్తూరు నరసింహారావు అనే దరఖాస్తుదారుడు తమ ఇంటి వద్ద చెరుకు రసం బండి వారు చెరుకు రసం పిప్పి తమ పక్కన ఉన్న ప్లాట్లో వేస్తున్నారు దానివల్ల మాకు ఇబ్బంది కలుగుతుందని అర్జీ ఇవ్వగా సానిటరీ సూపర్వైజర్ గారిని పరిశీలించి చెరుకు బండి వారి మీద యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మున్సి పల్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య సంరక్షణ అంగన్వాడీల లక్ష్యం

## - అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం
## - గర్భిణీ స్త్రీలతో ప్రత్యేక సమావేశం
## - ప్రీస్కూల్ పట్ల అవగాహన

**కారేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త :**



చిన్నారుల ఆరోగ్య సంరక్షణ అంగన్వాడీల లక్ష్యమని అంగన్వాడి సూపర్వైజర్ మాలతి గీతాబాయి అంగన్వాడీ టీచర్లు అన్నారు.అమ్మ మాట అంగన్వాడి బడి బాట కార్యక్రమంలోని భాగంగా సోమవారం మాణిక్యారం గ్రామంలోని రామాలయంలో మాణిక్యరం అంగన్వాడి కేంద్రం ఒకటి రెండు,కొత్తూరు మాణిక్యారం,ఎర్రబోడు ఒకటవ,రెండవ అంగన్వాడి కేంద్రాల్లో,పోలంపల్లి కాలనీ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దీంతోపాటు ఐదు సంవత్సరాలు నిండిన నలుగురు విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్ చేసారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్లు మాట్లాడుతూ..తల్లులకు తమ పిల్లల్ని అంగన్వాడి కేంద్రానికి పంపించడంపై ఆవశ్యకతను వివరించారు.అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతో పిల్లలకి చదువు నేర్పిస్తారని,ఇంగ్లీషు ,తెలుగు అక్షరాలు,అంకెలు నేర్పిస్తూ..పిల్లలచే వర్క్ బుక్ కూడా రాయిస్తారన్నారు.పిల్లలకి అంగన్వాడీ కేంద్రంలో మంచి పోషక విలువలు కలిగిన పోషకాహారం,ప్రతిరోజు రోజు గుడ్డు,పప్పు, ఆకుకూరలతో పౌష్టికాహారం అందజేస్తారని అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపించే పిల్లల తల్లిదండ్రులకు ప్రోత్సాహక బహుమతులను సైతం అందజేస్తామన్నారు.గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని సంతులిత ఆహారాన్ని అందజేయటం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలకు తమ పిల్లలను పంపి,తద్వారా పిల్లల ఉన్నత చదువులకై ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టీ గీత బాయి, హెచ్.ఎం.డి.రమేష్, సూపర్వైజర్ మాలతి,సంధ్య,కల్పన అంగన్వాడి టీచర్స్ అనంతలక్ష్మి, బి.వసంత,ఏ.సరిత,ఎం కృష్ణకుమారి,ఉమాదేవి, ఏ.ఉమాదేవి,పి.కృష్ణవేణి, కార్యదర్శి రవికుమార్, ఏఎన్ఎం జయమ్మ, అంగన్వాడి ఆయాలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి వార్షికోత్సవాలు

**కారేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలో కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఎనిమిదవ వార్షికోత్స వాలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు తురక నారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి పంచామృతాలు, కుంకుమ, పసుపు, గంధం,పాలు, రసాలతో అభిషేకాలు నిర్వహించి అర్చనలు చేశారు. పూజారి మల్లికార్జున శర్మ లు ఆలయంలో ఉదయం నుంచి గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, దీక్ష ధారణ, అభిషేకం, కుంకుమ పూజ, అమ్మవారికి ప్రత్యేక అలంకరణం, హోమం అనంతరం తీర్థ ప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్వో సంపత్ కుమార్ మాజీ ఎంపీపీ పగడాల మంజుల ఆలయ కమిటీ అధ్యక్షుడు తురక నారాయణ సావిత్రి, తురక రాంబాబు రమణ, ఇమ్మడి తిరుపతిరావు లు ఆలయ కమిటీ చైర్మన్ తురక నారాయణ, సభ్యులు తురక రాంబాబు, పాసిని నాగేశ్వరావు, శ్రీనివాసరెడ్డి, చింతల సందీప్, పోతు రాములు, పేర్ని వెంకటేశ్వర్లు, కుమ్మరి సత్యం, తురక కోటేశ్వరరావు, బొల్ల కొమరయ్య, భక్తుల నాగేశ్వరరావు, రావూరి యాకయ్య భక్త మండలి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పింజరమడుగులో భూ ఘర్షణ, దాడి

### - ఇరు వర్గాలపై కేసు నమోదు
### - ఎస్సై బి.సాయికుమార్

**కామేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో భూమి విషయమై ఘర్షణ,దాడి జరిగిందని ఎస్సై బి.సాయికుమార్ సోమవారం తెలిపారు.ఘర్షణ,దాడి వివరాలను పేర్కొంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరు వర్గాల కు చెందిన వారిపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మొదట ఇచ్చిన వారి ఫిర్యాదు మేరకు,తరు వాత ఇచ్చిన వారి ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేయడంతో పాటు దూషించి దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.సాయి కుమార్ తెలిపారు.

## గంజాయి పట్టివేత

**బూర్గంపహాడ్ ,జూన్ 17, ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను సోమవారం బూర్గంపహాడ్ ఎస్సై రాజేష్ తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ ఘటనపై ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం అదనపు ఎస్సై నాగ బిక్షం తో కలిసి మణుగూరు క్రాస్ రోడ్డు వద్ద వాహనములు తనిఖీ చేస్తూ ఉండగా మధ్యాహ్నం సమయంలో ఇద్దరు వ్యక్తులు ఒక మోటార్ సైకిల్ లో గంజాయి తరలిస్తూ దొరకగా వారిని పట్టుకొని విచారించగా దాసరి మధుకిరణ్ ఫోటోగ్రాఫర్, ఎల్ బి నగర్,హైదరాబాద్, అక్కాచలం ఏరియా,నల్గొండ జిల్లా, అల్లూరి కరుణాకర్, వినాయకుని గుడి, అయ్యప్ప కాలని , బండ్లగూడ ,నాగోల్ ,హైదరాబాద్, మునుగోడ్ రోడ్,నల్గొండ అని తెలిపి వారి వద్ద నుండి 330 గ్రాముల గంజాయి విలువ సుమారుగా రుగా రూ.16,500/ రూపాయలు దానిని వారు ఒడిస్సా రాష్ట్రం వెళ్లి ఒక ముసలి వ్యక్తి వద్ద కు వెళ్లి వెయ్యి రూపాయిలుకు కొనుగోలు చేసి అట్టి గంజాయిని, తీసుకొని మోటార్ సైకిల్ టీఎస్05ఈఎస్0107 గల బైక్, పై తీసుకొని వెళ్తుండగా పట్టుకొని వారి వద్ద నుండి గంజాయి , 2 సెల్ ఫోన్స్ , మోటార్ సైకిల్ లు స్వాదీన పర్చుకోనైనది. ఇట్టి కేసు లో సలీం, ఉదయ్, ఒక ముసలి వ్యక్తి లు పరారీ లో ఉన్నారు. విషయం పై బుర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కు ఫిర్యాదు ఇవ్వగా ఎస్ ఐ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేటలో వాసవిక్లబ్ డాన్ టు డెస్క్ కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త:**



వాసవిక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అశ్వారావుపేట మండలంలో డాన్ టు డెస్క్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో ముందుగా నల్లబాడు గ్రామానికి చెందిన ఏపుగంటి శ్రీనివాసరావు లక్ష్మి రాజేశ్వరి దంపతుల కుమారుడు బాపిరాజు ఒక సైనికుడిగా గత 11 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నందుకు గాను వాసవిక్లబ్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. మండలంలోని ఆసుపాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్లిపుల్ పొట్టి శ్రీనివాసరావు, ఐపిసి అత్తులూరి పురుషోత్తమరావు, రీజన్ చైర్మన్ భోగవల్లి రాంబాబు, స్థానిక వాసవిక్లబ్ ప్రెసిడెంట్ సత్యవరపు బాల గంగాధర్, కుమార్ రాజు, జల్లిపల్లి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా అధికారులు కృషిచేయాలి

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :

సుదూర ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్‌లో దరఖాస్తులు చేసుకొన్న గిరిజనులకు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో వివిధ సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన యూనిట్ అధికారుల సమక్షంలో అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ వీలైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. గిరిజనులు గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలలో పోడు భూముల పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు,



వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు మరియు గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు, బోరు, మోటారు కొరకు మరియు మారుమూల గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు, నూతనంగా మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకొనుట కొరకు, దీర్ఘకాలిక జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించుకోవడానికి డైలీ వేజ్ వర్కర్ గా అవకాశం కల్పించడం కొరకు, గురుకుల పాఠశాలల్లో సీట్లు ఇప్పించుట కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, తమ పొలాలలో బోర్లు తవ్వించుకోవడానికి అనుమతి కొరకు, గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కరన్, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, కొండరెడ్ల అధికారి మనిధర్, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ,మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిగిలిన గురుకుల సీట్లలో గిరిజన విద్యార్థులతో భర్తీ చేయాలి

## -జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని గురుకుల కళాశాలల్లో మొదటి సంవత్సర విద్యార్థుల ఎంపికలో భాగంగా మెరిట్ విద్యార్థులకు ప్రథమ ప్రాధాన్యతతో సీట్లు కేటాయించి, మిగిలిన సీట్లలో గిరిజన విద్యార్థిని విద్యార్థులతో భర్తీ చేయాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ కోరారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీట్ల స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు మారుమూల ప్రాంతాల నుంచి విద్యార్థులు భారీ ఎత్తున తరలి వస్తున్నారని, వారికి సీటు లభిస్తుందో లేదో అని ఆందోళన చెందుతున్నారని, మెరిట్ ఉన్న విద్యార్థులకు సీటు కేటాయిస్తే మెరిట్ రాని విద్యార్థులు సీటు రాలేదని బెంగతో మనస్తాపం చెందుతున్నారని, ప్రైవేటు కళాశాలలకు వెళ్లే ఆర్థిక స్తోమత లేక పదవ తరగతి వరకే చదువు ఆపేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఐటిడిఏ అధికారుల దృష్టిసారించి మెరిట్ రాని విద్యార్థులకు మిగిలిన సీట్లలో భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో కాటబోయిన శ్రీను, వెంకటేశ్వర్లు, సోడి దుర్గాభవాని,వర్సా మేఘన, తాటి శృతి కీర్తన, వగేల త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



# సీతానగరంలో అమ్మమాట ... అంగన్‌వాడీ బాట

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో ఐసీడీఎస్ దుమ్ముగూడెం ప్రాజెక్టు సిబ్బంది అమ్మమాట, అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కుంజా సునీల మాట్లాడుతూ ... 3 నుంచి 6 సంవత్సరాలు వయస్సు ఉన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని, ప్రైవేటు వద్దు... అంగన్‌వాడీ ముద్దు .. అనే నినాదంతో పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలను చేర్పించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీతానగరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎన్.వీరామణి, పలువురు తల్లులు, పిల్లలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో బ్రిలియంట్ ప్రభంజనం

సారపాక, ప్రభాతవార్త :







సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్థులు కార్పొరేట్‌కి ధీటుగా మేమేమి తక్కువ కాదని, రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డా.బీఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఎన్.వెంకటసాయిగణేష్ 465, బీ.జాహ్నవి 460, పీ.జయంత్‌రెడ్డి 459 మార్కులు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా డా.బీఎన్ఆర్ మాట్లాడుతూ .. ఇటీవల ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో కూడా బ్రిలియంట్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని, మీరు కూడా భవిష్యత్తులో జరగబోయే సెకండ్ ఇయర్ పరీక్ష ఫలితాలలో మళ్లీ స్టేట్ మార్కులు సాధించి, అలాగే ఎంసెట్ లో కూడా మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు, మన మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.ఈ విద్యా సంవత్సరం కై అడ్మిషన్లు జరుగుచున్నవని, వ్యయ ప్రయాసలతో హైదరాబాద్,ఖమ్మం వంటి దూరప్రాంతాలకు వెళ్లి విద్యార్థులు ఆశించిన ఫలితాలు సాధించలేక పోతున్నారని, సాధారణ ఫీజులతో బ్రిలియంట్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాదించి మండలానికి తలమానికంగా నిలుస్తున్నారని అన్నారు. వచ్చే జులై నెల నుండి ఎంసెట్ లాంగ్ టర్మ్, జేఈఈ మెయిన్స్‌కి కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆయన తెలియజేశారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని టాప్ టెన్ కాలేజీల్లో సీటు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రగళ్ళపల్లి లిఫ్ట్‌కింద సాగునీరు విడుదల

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రగళ్ళపల్లి వద్ద గోదావరి సమీపంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఆయకట్టు కింద రైతులకు సోమవారం సాగునీరును విడుదల చేశారు. భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద మోటార్‌ల స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ప్రగళ్ళపల్లి లిఫ్ట్ కింద సుమారు 2వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ కార్యక్రమంలో పలువురు ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.






# తన కుమారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయుడు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పర్ణశాల జడ్పీహెచ్ఎస్‌లో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఉబ్బా శివయ్య అనే ఉపాధ్యాయుడు తన ఇద్దరు కుమారులను ఎంపీపీఎస్ అంజుబాక గ్రామంలో సోమవారం ప్రభుత్వ బడిలో చేర్పించారు. పెద్ద కుమారుడు ఉబ్బా హర్షవర్ధన్‌ను 4వ తరగతిలో, చిన్న కుమారుడు ఉబ్బా రుణివర్ధన్‌ను రెండవ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం విద్యార్థులను మంచి భోజనం, రాగిజావ, నోట్‌బుక్స్, టెక్ట్స్‌బుక్స్, యూనిఫాం, అన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య, విద్యార్థులను అందుతుందనే భావనతో ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించినట్లు ఆయన తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా తన ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినందుకు పర్ణశాల ఇంచార్జ్ హెచ్ఎం ఏ.జే.ప్రభాకర్, అంజిబాక ప్రధానోపాధ్యాయురాలు వై.పార్వతి, పర్ణశాల సోషల్ టీచర్ ఎం.లక్ష్మీరాంతోపాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

# గిరిజన గురుకులంలో రెండవ విడత స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ విజయవంతం

భద్రాచలం, ప్రభాతవార్త :



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం జూనియర్ ఇంటర్ రెండవ విడత బాలురు 352, బాలికలు 142 సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ సోమవారం భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఆదేశానుసారం ఆర్.సి.ఓ అరుణ కుమారి ఆధ్వర్యంలో వివిధ కోర్సులకు మొత్తం విద్యార్థిని,విద్యార్థులు 494 సీట్లకు గాను 362 సీట్లు పారదర్శకంగా బాలురు, బాలికలకు కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయడం జరిగిందని, బాలురు 352 సీట్లకు గాను 220 మందిని బాలికలు 142 సీట్లకు గాను 142 మందిని భక్తి చేయడం జరిగిందని, మిగిలిన బాలురు 132 ఖాళీ సీట్ల భర్తీకి సంబంధించి తదుపరి చర్యలు త్వరలో ప్రకటించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు దేవదాస్, సత్యనారాయణ, శ్యాం కుమార్, హరికృష్ణ, భద్రాచలం ప్రిన్సిపాల్ పద్మావతి, రమాదేవి, నాగేంద్రమ్మ, మాధవి లత, చైతన్య, పుల్లమ్మ లెక్చరర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

నేడు విద్యుత్ వైర్ల మరమ్మత్తులు, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటులో భాగంగా సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పట్టణంలోని భగవాన్‌దాస్‌కాలనీ, అల్లూరి సీతారామరాజు కాలనీ, జగదీష్‌కాలనీలలో ఈ అంతరాయం ఏర్పడనుందని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# అంతర్జాతీయ సహకార సంవత్సరంగా యూఎన్‌సీవో గుర్తింపు

## - అంటే రైతును ప్రపంచం మొత్తం గుర్తించటం

## అన్నట్లే : మండే



**కొత్తగూడెం, జూన్ 16 – ప్రభాతవార్త:**

సోమవారం హౌసింగ్ బోర్డు లోగల ది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., కొత్తగూడెం కార్యాలయంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా సొసైటి ఛైర్మన్ మండే వీరహనుమంతరావు గారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది. ఈ సందర్భంగా సొసైటి ఛైర్మన్ మండె వీరహనుమంతరావు గారు మాట్లాడతూ అంతర్జాతీయ వేదిక మన సహకార రంగాన్ని గుర్తించి, సహకార వ్యవస్థ అభివృద్ది కొరకు ఈ సంవత్సరం ను సహకార సంవత్సరం గా నిర్ణయించటం మంచి తరునమని, సహకార వ్యవస్థ అభివృద్ది అంటె ప్రాథమికంగా రైతు అభివృద్ది అని,రైతు బాగుంటేనే గ్రామాలు, పట్టాణాలు, రాష్ట్రాలు మరియు దేశాలు బాగుంటాని తెలియజేసారు, అంతర్జాతీయ సహకార సంవత్సరం గా గెవిదివీ గుర్తించటం అంటే, రైతును గుర్తించటం అన్నట్లే అని,ఈ సంవత్సరం రైతులందరికి వ్యవసాయం లో మంచి పంటలు పండాలని, కొత్తగూడెం సంఘం ను నీశివీ నమోదు చేయటం వలన రైతులకు మరింత సేవ చేయవచ్చని, నీశివీ ద్వార సుజాతనగర్ మండలంలోని 700 మంది రైతుల వద్ద నుండి రూ 2500/ లు వాటధనం క్రింద డిపాజిట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం కూడా అంతే వాటధనం జమ చేస్తూందని, అట్టి వాటధనం తో రైతులకు మరింత చౌక ధరలకు ఎరువులు విత్తనాలు మరియు పురుగు మందులు అందుబాటులో ఉంచుతామని, రైతుల అవసరమైన ట్రాక్టర్లు, వరి కోసే మిషన్లు మొదలగు వ్యవసాయ పరికరాలు కుడా ఈ నీశివీ ద్వార అందుబాటులో ఉంచుతామని తద్వార రైతు ఆదునిక పద్దతిలో వ్యవసాయ చేసి రైతు మరింత లాబాలు అర్జించి, రైతు అన్ని రంగాలలో అభివృద్ది చెందాలని అన్నారు, గత సంవర్సరం కొత్తగూడెం సంఘం ద్వార సుమారు 2 కొట్ల 50 లక్షల రూపాయల విలువగల ఎరువులను లీళిశి ధరలకు రైతులకు సరఫరా చేయటం జరిగినది, ఈ సంవత్సరం కూడా రైతులకు సబ్సిడి పై పచ్చిరొట్ట విత్తనాలు మరియు లీళిశి ధరలకు ఎరువులు అందుబాటులో ఉంచుతామని తెలియజేసారు. ఈ సంవత్సరం యాసంగి సిజన్ లో ప్రభుత్వ మద్దతు ధరకు రైతుల వద్ద నుండి సుమారు 70 వేల క్వింటాల ధాన్యం అనగా 270 లారీల ధాన్యం ను కొనుగోలు చేసి ప్రభుత్వం కేటాయించిన మిల్లులకు సరఫరా చేయటం జరిగినది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధక్షులు కూచిపూడి జగన్నాధ రావు, సొసైటి డైరెక్టర్లు బండి అమృత రావు, గుగులోతు చందర్, కర్నాటకపు రాంచందర్ రావు,తిట్ల విజయకూమారి, సంఘ సెక్రటరి పండ్ల సారయ్యా, రైతుల్ పాల్గోన్నారు.

# మధ్యాహ్న భోజన వర్కర్ల వినతి



**కొత్తగూడెం టౌన్, జూన్ 16 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై విద్య శాఖ అధికారికి వినతి పత్రాలు అందించడం జరిగింది. ఏమనగా విషయము మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమస్యలు పరిష్కరించు విషయమై తమరికి విజ్ఞప్తి చేసి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పనిచేస్తున్న వంట కార్మికులను పరిశీలించు చాలా దారుణంగా ఉన్నవని మెనూ చార్జీలు ప్రభుత్వము చెల్లిస్తున్న దాని మార్కెట్లో వాటి ధరలకు ఏమాత్రం సరిపోవడం లేదు కానీ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు మాత్రం తప్పనిసరిగా మెనూ ప్రకారం వంటలు చేయండి లేదంటే ఊరుకోండి మరొకరు చేస్తారు అంటూ బెదిరింపులకు పాలు పడుతున్నారు ఇట్టి విషయాలపై జిల్లా విద్యాశాఖ అధికారి గారికి వెంకటేష్ స్వరాచారి గారు ప్రభుత్వమే కోడిగుడ్డు సరఫరా చేయాలని వంటగ్యాసు అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసినట్టు ప్రభుత్వ పాఠశాల సరఫరా చేయాలని పెండింగ్ ఉన్న బిల్లులు కూడా తక్షణమే విడుదల చేయాలని ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి మండల కార్యదర్శి ఎండూరు ప్రభావతి పొదలమంగా స్వప్న బుజ్జమ్మ మోనిక తదితరులు వినతి పత్రాలు అందజేయడం జరిగింది.

# ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

## - లక్ష్మీదేవిపల్లి మండల ప్రెస్‌క్లబ్ ఎన్నిక ఏకగ్రీవం

## - అధ్యక్షులు.. రాజ్ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా..

## యాకుపాషా నియామకం



లక్ష్మీదేవిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాజ్ శేఖర్ (మన తెలంగాణ)



లక్ష్మీదేవిపల్లి ప్రెస్ క్లబ్ సెక్రటరీగా యాకుబ్ పాషా (ఆంధ్రప్రభ)

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 16 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ క్రిష్ణ ఇన్ హోటల్ లో జర్నలిస్టులు సమావేశమై ఈ కమిటీని ఎన్నిక చేశారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా శంకర్ (వార్త), అధ్యక్షుడిగా రాజ్ శేఖర్ (మన తెలంగాణ), ఉపాధ్యక్షుడిగా శేఖర్ (సాక్షి), పురుషోత్తం (జనంసాక్షి), ప్రధాన కార్యదర్శిగా యాకుబ్ పాషా (ఆంధ్రప్రభ), సహాయ కార్యదర్శిగా మురళి (మనం), నాగరాజు (సూర్య), కోశాధికారిగా వెంకట్ (నవతెలంగాణ), క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా వాహబ్ (నవభూమి), రాజేందర్ (వెలుగు), షఫీ (సూర్య), ప్రసాద్ (మెట్రో ఈవెనింగ్), సతీష్ (దిశ), అశోక్ (ప్రజాజ్యోతి) లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజ్ శేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని హామీ ఇచ్చారు.

# అన్నదాత ఖాతాల్లోకి డబ్బులు జమ

## - వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రైతులతో ముఖాముఖి



**ఆళ్లపల్లి జూన్ 16 ప్రభాతవార్త:**

ఖరీఫ్ పంటకు రైతు భరోసా చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు సోమవారం పచ్చ జెండా ఊపడంతో రైతులకు వానాకాలం పంటలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆనందోత్సవాలతో మండలంలో జరిగిన రైతు వేదికలలో వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ ఎంపీడీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో ప్రత్యక్ష ప్రసారంలో రైతులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యక్ష ప్రసారంలో రైతులతో నేరుగా ఖరీఫ్ సాగులపై రైతులను అడిగి తెలుసుకున్నారు.రైతుల ఖాతాలలో నగదు జమ చేయడానికి లబ్ధిదారుల జాబితా వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధం చేశారని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ప్రసారంలో అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఖరీఫ్ సాగులో సాగులో తేమ శాతం ఎక్కువగా ఉంటుందని భూమినిబట్టి వ్యవసాయం చేయాలని వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులు మెలకువలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పంటను పండించే విధంగా చూడాలని రైతులకు తెలియజేశారు ఈ వర్షాకాలం సీజన్లో వరి సాగులో కలుపు రాకుండా నాసు ఏర్పాటు చేసుకోవాలని పొలాలలో నీటి శాతం సూర్య రష్మీ నుండి కాపాడుతుందని మునగ తోటలు రైతులు వేసే విధంగా చూడాలని వారు తెలియజేశారు. కృత్రిమ ఎరువులు ఏర్పాటు చేసుకోవడం వలన పంటలు దిగుమతి ఎక్కువగా వస్తుందని రైతులకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులపై ప్రత్యేక దృష్టి ఏర్పాటు చేసిందనీ ఎవరు అధర్య పడవద్దని ప్రతి ఒక్కరి ఖాతాల్లో నగదు జమ అవుతుందని ప్రతి రైతు జాబితాను ప్రభుత్వానికి అందించామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పెనగట్ల పాపారావు. పాయం రామ నరసయ్య పడిగ సమ్మయ్య మోకాళ్ళ శేఖర్ కొమరం ప్రభాకర్ కొమరం హనుమంతు గోగ్గల వెంకటేశ్వర్లు గొగ్గల లక్ష్మి వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# బదిలీపై వచ్చిన అధికారికి సన్మానం

**రుద్రంపూర్, జూన్ 16 – ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని జి. యం ఆఫీస్‌లో డి.వై.జి.ఎం,(పర్సనల్) గా కె.వి.మోహన్ రావు కొత్తగూడెం ఏరియా జి.ఎం ఆఫీస్ కు బదిలీపై వచ్చిన సందర్భంగా ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులు అందరూ కలిసి జీఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు డి.వై.జి.ఎం(పర్సనల్), కె.వి.మోహన్ రావుకు పూల బొకే ఇచ్చి శాలువతో స్వాగతించడం జరిగింది, రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో, ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చూడాలని, ఉద్యోగులు రావలసిన ప్రమోషన్లు,ఇంక్రిమెంట్లు,రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు త్వరగా సెటిల్మెంట్ చేయాలని,అలాగే క్వార్టర్స్ సీనియార్టీని బట్టి ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూడాలని, సింగరేణి సంస్థలో జరిగే పలు కార్యక్రమాలను విజయవంతం అయ్యేలా చూడాలని, ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు,అలాగే కొత్తగూడెం ఏరియా జి.ఎం ఆఫీస్ కు బదిలీపై వచ్చిన మతీన్ హుస్సేన్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్, హరీష్,పర్సనల్ ఆఫీసర్ లను స్వాగతించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరావు, ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య,గోపు కుమార స్వామి, ఈ మోహన్ రెడ్డి, ఎం.డి.సత్తార్ పాష, సిహెచ్.సాగర్, సంఘరావు, మల్లికార్జున్, సెంట్రల్ మరియు బ్రాంచ్ కార్యదర్శిలు, సకినాల సమ్మయ్య, సీతారామరాజు, పోషం శ్రీనివాస్, ఎం.కొమురయ్య, శనిగరపు కుమార్, వెంకటస్వామి, నాయకులు భాను కమల్, శ్రీనివాస్ రెడ్డి, లెనిన్ బాబు, రాజేశ్వరరావు, రవీందర్, కే నాగేశ్వరరావు, కే కుమార్, సత్యనారాయణ ఆలం, ఉమర్, ప్రసాద్, కిషోర్, గుత్తుల రవి, నాగరాజు, చంద్రావతి, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# యువ పరిశోధకుడు మహ్మద్ సలీం

**కొత్తగూడెం టౌన్, జూన్ 16 – ప్రభాతవార్త:**



చెన్నైలోని సత్యభామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ (పీహెచ్.డి) పట్టా పొందిన యువ పరిశోధకుడు మొహమ్మద్ సలీమ్. హైదరాబాద్, జూన్ 16,: ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ రంగంలో నిబద్ధతతో పరిశోధనలు నిర్వహిస్తున్న మొహమ్మద్ సలీమ్‌కు చెన్నైలోని ప్రతిష్టాత్మక సత్యభామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పీహెచ్.డి ప్రదానం చేసింది. అతని డాక్టరల్ థీసిస్ "హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ ఫర్ పవర్ ఫ్లో కంట్రోల్ అండ్ పీఐ కంట్రోలర్ ట్యూనింగ్ ఇన్ గ్రిడ్‌ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ సిస్టమ్స్". ఈ డిగ్రీని 2025 జూన్ 14న జరిగిన విశ్వవిద్యాలయ 34వ స్నాతకోత్సవం సందర్భంగా అధికారికంగా ప్రదానం చేశారు. డా. మొహమ్మద్ సలీమ్ (తండ్రి: దివంగత అగ్బాల్, తల్లి: జమీలున్నిసా బేగం) విద్యా రంగంలో తన ప్రభావవంతమైన పరిశోధనల ద్వారా విశేష గుర్తింపు పొందారు.అతని అనేక పరిశోధనాత్మక రచనలు స్కోపస్ మరియు వెబ్ ఆఫ్ సైన్స్ వంటి ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి.ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన వ్యవస్థల రంగంలో ఆయన చేసిన శాస్త్రీయ కృషి ఈ రంగ అభివృద్ధికి గణనీయంగా దోహదపడింది.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

**- భారీ సంఖ్యలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి మెచ్చా నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాతగా మెచ్చా నాగేశ్వరరావుకు మంచి పేరు వచ్చిందన్నారు. అలాగే రాష్ట్రంలోనే మచ్చలేని నాయకుడిగా మెచ్చ నాగేశ్వరరావు నిలిచారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్, అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించి అందరి మన్నలలో అందుకున్నారు. ఇలాంటి నాయకుడు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు మరింత సేవ చేసే విధంగా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు దారా వెంకటేశ్వరరావు,



సంగొండి రాఘవులు, మాజీ జెడ్పిటిసి కొడగండ్ల వెంకటరెడ్డి, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, చిన్న పిచ్చయ్య, భూపతి శ్రీనివాసరావు, మండల రైతు సానా సమితి మాజీ సభ్యులు నరుకుల్ల వాసు, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షులు సూర వెంకటేశ్వర్లు, గానుగపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు ఉగ్గం శ్రీను, ఎస్టీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు పాండ్ల అంజన్ రావు, కేలోతు శ్రీనివాస్ నాయక్, బీరకాయల వెంకటేశ్వర్లు, గఫార్, జిల్లా యువజన నాయకులు శ్రావణ్, మండల యువజన ప్రధాన కార్యదర్శి పోశం హనుమంతురావు, మండల యువజన నాయకులు సయ్యద్ యాకూబ్, మహ్మద్ చోటు, సానిక మల్లేష్, అశోక్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల ప్రవేశంకు దరఖాస్తు చేసుకోండి

**- ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్**



**అన్నపురెడ్డిపల్లి జూన్ 16(ప్రభాతవార్త):**

తెలంగాణ ప్రభుత్వ క్రీడ పాఠశాలల్లో నాల్గోవ తరగతిలో ప్రవేశంకు విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని. విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ కోరారు. హకీంపేట్(బాలురుకు 20 సీట్లు,బాలికలకు 20 సీట్లు).కరీంనగర్(బాలురుకు 20 సీట్లు,బాలికలకు 20 సీట్లు).అదిలాబాద్(బాలురుకు 20 సీట్లు,బాలికలకు 20 సీట్లుకు)క్రీడా పాఠశాలల్లో ప్రవేశ ప్రకటనకు రూపొందించిన కరపత్రాన్ని.అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఆసక్తి కలిగిన బాల బాలికలు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా అప్లికేషన్లో వివరాలను పొందుపరిచి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అప్లికేషన్ ప్రింట్ అవుట్ను



ఎర్రగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో తేదీ 18 జూన్ 2025(బుధవారం) ఉదయం వరకు అందజేయాలన్నారు. ఎర్రగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జూన్ 18 న(బుధవారం నాడు)అర్హత కొరకు పలు క్రీడల్లో పోటీలు నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రతిభ కనబరిచిన బాలబాలికలు జిల్లా స్థాయికి ఎంపిక చేయబడతారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు చరవాణి నెంబర్ 9010335333 కు సంప్రదించాలన్నారు.

# రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 16 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతు వేదికల ద్వారా రైతు నేస్తం కార్యక్రమము ఏర్పాటు చేసి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో భాగంగా సోమవారం పాల్వంచ మండలం పరిధిలోని పాయకారియానంబైల్ రైతు వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రివర్గం ముఖాముఖిగా రైతులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వానాకాలం రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం ఒకే దఫా 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, రైతులకు సన్న బియ్యం పై



క్వింటాకు 500 రూపాయల బోనస్, సబ్సిడీ విత్తనాలు, ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నదన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు ఈ కార్యక్రమంలో ఎం.డి.ఓ విజయభాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ.డి.ఏ యు నరసింహారావు, ఏ.ఓ.పి శంభో శంకర, ఏ.పి.ఎం రాంబాబు, ఏ.పీ.వో రంగా, ఏ.ఈ.వోలు నరేష్, భువనేశ్వరి పంచాయతీ కార్యదర్శి మధు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, శెట్టిపల్లి తదితరులు పాల్గొన్నారు .

# నాగారం కాలనీ రైతు సదస్సులో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 16 - ప్రభాతవార్త:**

భూభారతి ప్రక్రియలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రైతు సదస్సులలో పాల్వంచ మండలం పరిధిలోని నాగారం కాలనీ లో సోమవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకునే విధానాన్ని,అధికారులు చేస్తున్న చర్యలను కొత్వాల పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న భూభారతి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దారా ప్రసాద్,రెవెన్యూ అధికారి రవికుమార్ రెడ్డి, నాగారం కాలనీ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,



నాగారం కాలనీ మాజీ ఉపసర్పంచ్ బానోతు ప్రసాద్, సుంకర కోటేశ్వరరావు, శంకర్, వీరు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




# సంక్షేమ బోర్డు ను కార్మిక శాఖా నిర్వహించాలి

**- ఏఐటీయూసీ బీడబ్ల్యూసీ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్**

**పాల్వంచ టౌన్, జూన్ 16 - ప్రభాతవార్త:**



తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేటీకరణ ఆపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల మల్లికార్జున్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ డి వేణుగోపాల్ జిల్లా లేబర్ కమిషనర్ ఎండి షర్ఫుద్దీన్ లకు విడదీపత్రం అందించారు ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును 2009 నుండి 2024 వరకు విజయవంతంగా నడిపించిన కార్మిక శాఖ నేడు పలు రకాల సమస్యలు చూపి ప్రైవేటీకరణ చేసేందుకు ఈ నెల నాలుగో తారీఖున నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన తెలిపారు ఈ నోటిఫికేషన్ను పోరాటాలతో అడ్డుకుంటామని కార్మిక శాఖ ఆధ్వర్యంలోనే సంక్షేమ బోర్డు నిర్వహించాలని కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తే శాఖ అధికారులపై వారం పడదని సస్సును ఒకటి నుండి రెండు శాతానికి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరికృష్ణ జిల్లా నాయకులు దారావత్ గోపి నాయక్ పెనుమడి పున్నయ్య జన్నోజు శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# వాసవీక్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ కార్యక్రమం

**పాల్వంచ టౌన్, జూన్ 16 - ప్రభాతవార్త:**

ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వారి ఆదేశంతో డాన్ టు డస్క్ అంటే సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు సమాజ సేవా కార్యక్రమాలు చేసే కార్యక్రమాన్ని డాన్ టు డస్క్ అంటారు ఈ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలైన పేషెంట్లకు షుగర్ టెస్టులు విజయ కేర్ హాస్పిటల్ డాక్టర్స్ గోపి నందన్ అనూష లక్ష్మి వారి సహకారంతో నిర్వహించడం జరిగింది, అలానే శిశు మందిర్ స్కూల్ కి ఒక నీటి ట్యాంకు, మరియు ఆ స్కూల్లో చదువుతున్న చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది, అలానే ఐదుగురికి నిత్యవసర వస్తువులు బియ్యం, పప్పు, ఉప్పు, మంచి నూనె, వాసవి క్లబ్ నాయకులు చుండూరి శ్రీనివాసరావు సహకారంతో ఐదు కిట్ లు ఇవ్వడం జరిగింది, అలానే ఒక రైతుకు సన్మానం చేసి ఒక బేషన్ మరియు పార ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బండారు వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, రేపాక రాజ మనోహర్, హాజరయ్యారు చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలవాది ప్రకాష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ పెండ్యాల రోజులక్ష్మి, ఇంటర్నేషనల్ నాయకులు ధారా నరసింహారావు, మిరియాల నాగశ్రీలత మరియు వాసవి క్లబ్ వనిత వాసవి క్లబ్ ప్రెసిడెంట్, సంక సర్వేష్ సెక్రటరీ, దారా శంకర్, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ సంక రమ, సెక్రటరీ దారా మాధవి, ట్రెజరర్ దొంతు మోనిక, వాసవి వనిత క్లబ్ వైస్ ప్రెసిడెంట్ వంకధార ఇందిరా, మధు, ఇందిరా పాల్గొన్నారు.



## చిరుధాన్యాలను కూరగాయలను పండించండి

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**బోనకల్, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికల నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. బోనకల్ మండల పరిధిలో ముష్టికుంట్ల మరియు చిన్న బీరవల్లి క్లస్టర్ రైతు వేదికల నందు ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి కొంతమంది రైతుల నుంచి వ్యవసాయ పంటల సాగు వివరాలు, వరి పంట బోనస్ వివరాలు, రుణమాఫీ పథకాల లబ్ధి గురించి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాల ద్వారా ముఖ్య శాస్త్రవేత్తల నుంచి రైతులకు పలు సూచనలు మరియు సలహాలు అందించుటకు ఉపయోగపడుతుందని అదేవిధంగా వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులను మరియు మెలుకువలు శాస్త్రవేత్తల ద్వారా అందించడానికి సులువుగా ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాల ద్వారా ప్రతి మంగళవారం వివిధ ముఖ్య శాస్త్రవేత్తల ద్వారా వివిధ పంటలపై మరియు క్షేత్రస్థాయిలో రైతులకు పలు



సాంకేతిక సలహాలు అందించడానికి ఒక ముఖ్యపాత్ర పోషిస్తుంది. బోనకల్ మండల పరిధిలో ఈ వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మ కమిటీ చైర్మన్ (మధిర) కర్నాటి రామకోటేశ్వరావు సహాయ వ్యవసాయ సంచాలకులు (మధిర) స్వర్ణ విజయ్ చంద్ర మరియు మండల వ్యవసాయ అధికారి(బోనకల్) పసునూరి వినయ్ కుమార్ గారు, తహసీల్దార్ యమ్. రమాదేవి గారు, ఎంపీడీవో ఆర్. రమాదేవి గారు, వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, నాగినేని నాగసాయి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్ సాహెబ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ నల్లమోతు సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ ప్రసాద్ గారు, సహకార సంఘం చైర్మన్(బ్రాహ్మణపల్లి) ఏనుగు నాగేశ్వరరావు గారు, గాలి దుర్గారావు గారు, బీపీ నాయక్ గారు, చేబ్రోలు వెంకటేశ్వర్లు గారు, పలువురు ప్రజా ప్రతినిధులు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## 16 సర్కిళ్ల ఎస్ఈ, డీఈలతో సీఎండీ వీడియో కాన్ఫరెన్స్

**కొత్తగూడెం, జూన్ 16 - ప్రభాతవార్త:**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్, విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో 16 సర్కిళ్ల ఎస్ ఈలు , డి.ఈ. టెక్నికల్ లతో సోమవారం సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి గారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యుత్ సిబ్బందికి ఈ క్రింది సూచనలు జారీ చేసారు. విద్యుత్ సిబ్బంది పనులు చేసే క్రమంలో జాగ్రత్తగా, భాద్యతాయుతంగా విధులు నిర్వర్తించే విధంగా చూడాలని ఎస్ఈలు , డి.ఈ.టెక్నికల్ మరియు డి.ఇ. ఆపరేషన్స ను ఆదేశించారు. ప్రమాద భరితంగా ఉండి విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నటువంటి లూజు లైన్ లు, వంగిన పోల్స్, తుప్పు పట్టిన పోల్ లను, తక్కువ ఎత్తులో ఉన్న డీటీఆర్ ప్లింత్, లైన్ క్రాసింగ్, డబుల్ ఫీడింగ్ వచ్చే వాటిని గుర్తించి, వీటన్నిటిని మార్చాలని అందుకు తగ్గట్టుగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. అలాగే రైతులు, విద్యుత్ వినియోగదారులు వారి పరిధిలో లూజ్ లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న డీటీఆర్ ప్లింత్ లను, ప్రమాదభరితంగా ఉన్నవాటిని గుర్తించి తమ పరిధిలోని సెక్షన్ ఆఫీసర్ కి తెలియజేయాలని కోరారు. ప్రతి సర్కిల్/జిల్లా పరిధిలో ఎల్లప్పుడు అప్రమతంగా ఉంటూ వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కలిపించి వినియోగదారుల్లో చైతన్యం కలిపించాలని వివరించారు. రైతులు, వినియోగదారులు ఎట్టి పరిస్థితిల్లో సంస్థ చేయవలసిన విద్యుత్ పనులు చేయకూడదని, 1912 ద్వారా సేవలు పొందవచ్చని కోరారు. ప్రతి సర్కిల్ లోని డి.ఈ టెక్నికల్ ఆధికారులను సేఫ్టీ అధికారులు గా నియమించామని,



జీరో విద్యుత్ ప్రమాదాల లక్షంగా సబ్ డివిజన్ , సెక్షన్ వారిగా విద్యుత్ భద్రత పై సమావేశాలు నిర్వహించి, విద్యుత్ వినియోగదారులకు పూర్తి అవగాహన వచ్చేటట్లు వివరించాలన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి సమిష్టి కృషి అవసరమని, ప్రమాదాలను సమర్ధవంతంగా తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, నిరంతర శిక్షణ , భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన భద్రతా ప్రమాణాలను పెంచగలుగుతున్నామని తెలిపారు.ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్‌ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఏరియాలో యోగ శిక్షణ

**రుద్రంపూర్, జూన్ 16 - ప్రభాతవార్త:**

జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వము మరియు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు 14.06.2025 నుండి 20.06.2025 నిర్వహించే యోగా బూట్ క్యాంపుల నిర్వహణ లో భాగముగా సోమవారం నాడు కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన యోగా శిక్షణ కు ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం జి.వి కోటి రెడ్డి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా వలన మనసు



శరీరం ప్రశాంతంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యోగాను చేస్తూ వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమములో ఎస్ఓ టు జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వీ మల్లికార్జునరావు ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం(పర్స నల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డివై పిఎం గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు మజ్జి.మురళి, మొహమ్మద్ మాథీన్ హుస్సైన్, ఐటీ మేనేజర్ కె శేషాశ్రీ, అధికారులు టి. సత్యనారాయణ, బి తౌర్య, బి మాధవ్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## హెడ్డాఫీస్‌లో యోగా శిక్షణా తరగతులు

**కొత్తగూడెం, జూన్ 16 - ప్రభాతవార్త:**

జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వము మరియు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు 14.06.2025 నుండి 20.06.2025 నిర్వహించే యోగా బూట్ క్యాంపుల నిర్వహణ లో భాగముగా ఈ రోజు తేదీ. 16.06.2025, సోమవారం నాడు



సింగరేణి ప్రధాన కార్యాలయము లోని హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ నందు మరియు కార్పొరేట్ లోని అన్ని డిపార్ట్మెంట్ ల నందు యోగా శిక్షకులచే ఉద్యోగులకు యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అదే విధముగా జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఉదయం సింగరేణి ప్రధాన కార్యాలయము నందు కార్పొరేట్ పరిధిలోని ఉద్యోగులచే మెగా యోగా కార్యక్రమం నిర్వహించబడును. ఈ యోగా బూట్ కార్యక్రమములో కార్పొరేట్ పరిధిలోని అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు మరియు ఉద్యోగులు యోగా మాస్టర్లు పాల్గొన్నారు.




## రైతుల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

### - మిర్చి కొనుగోలు ప్రారంభించిన చైర్మన్ బండారు

**మధిర జూన్ 16 ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని రైతులకు సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని మధుర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు. సోమవారం మధిర మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో నిర్వహించిన ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్లో స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని అన్నారు. రైతు రుణమాఫీ పై ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీని చేసిన ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసాను వేసిందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంట పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను ఎటువంటి పరిమితులు లేకుండా రైతులకు ఎకరానికి రూ 12వేలు రైతుల ఖాతాల్లో మంగళవారం నుండి జమ కానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం రైతుల పట్ల ప్రభుత్వం కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. నియోజకవర్గంలోని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించే దిశగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా నిరంతర కొనుగోలుకు అవకాశం కలిగించే విధంగా మార్కెట్ను ఏర్పాటు చేసేందుకు డిప్యూటీ సీఎం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రతిపాదిత నివేదికలను అందజేసి వారి సహకారం అందించాలని కోరనున్నామని తెలిపారు. ఈ ప్రతిపాదన ఆమోదం లభిస్తే మధిర ప్రాంత రైతాంగానికి వ్యవసాయ మార్కెట్ ద్వారా పూర్తిస్థాయి లబ్ధి చేకూరనున్నదన్నారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న గోడౌన్లను, మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న స్థలాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతాంగానికి మార్కెట్ కు ప్రయోజనం చేకూరేలా డిప్యూటీ సీఎం సహకారంతో కృషి చేయనున్నట్లు వెల్లడించారు. రైతులు వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మధిర ఎర్రుపాలెం తాసిల్దార్లు రాళ్ల బండి రాంబాబు, ఉషా శారద, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మండలాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, తుమాటి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ రమణ నాయక్, కిసాన్ సెల్ నాయకులు రైతులు పాల్గొన్నారు.



# గిరిజన మహిళలు పారిశ్రామికంగా ఎదగానికి చేయూత

-సొసైటీలు ఏర్పాటు చేసి ఇసుక ర్యాంపుల నిర్వహణకు రూ.50లక్షలు ఆర్థిక వెసులుబాటు

-టిప్పర్లు, ప్లానింగ్ మిషన్, దోజర్లు అద్దెకు ఇప్పించేందుకు సహకారం

-బినామీలను నమ్మి మోసపోవద్దు

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్



భద్రాచలం, ప్రభాతవార్త :

ఐటీడీఏ మరియు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు పారిశ్రామికంగా చేయూత అందించడానికి గిరిజన ఇసుక సొసైటీలకు ఆర్థిక సహాయం అందించి ఆదివాసి గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులు నడుపుకొని జీవనోపాధి పెంపొందించుకొని తమ గ్రామాలలోని కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పొందడానికి ఆ గ్రామంలోని గిరిజన మహిళా సొసైటీలకే పూర్తిస్థాయిలో ఇసుక ర్యాంపులు నడిపించుకునే బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలోని ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న మహిళా సొసైటీలతో ఒకరోజు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ మహిళలతో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న గిరిజన మహిళలు కాంట్రాక్టర్లను, బినామీలను నమ్మి ఇసుక ర్యాంపుల నిర్వహణ వారికి అప్పగించకుండా మహిళలందరూ ఐకమత్యంగా ఉండి గోదావరిలో నుండి ఇసుక వెలికితీత మరియు నిర్వహణ బాధ్యత, ఉత్పత్తి స్థాయిలో ఏజెన్సీ ప్రాంతంలోని ఆయా గ్రామాల పరిధిలో ఉన్న సొసైటీలు సొంతంగా ఇసుక ర్యాంపులు నిర్వహించుకోవడానికి, తద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద రెండు సొసైటీలను ఎంపిక చేసి సొసైటీ కి 50 లక్షల చొప్పున ఆర్థికవేసులుబాటు కల్పించి అధికారుల సహాయంతో గోదావరిలో ఇసుక స్టాక్ పాయింట్ గుర్తించి టిప్పర్లు ప్లానింగ్ మిషన్ దోజర్లు అద్దెకు ఇప్పించడం జరుగుతుందని, వాటి ద్వారా ఇసుక స్టాక్ పాయింట్ కి తరలించిన దగ్గర నుండి ఎన్ని క్యూబిక్కుల ఇసుక టిప్పర్ల ద్వారా రవాణా అవుతున్నది, ఇసుక స్టాక్ పాయింట్ కి చేరవేసిన దగ్గర నుండి వాటి నిర్వహణ బాధ్యత పూర్తిగా ఇసుక సొసైటీ మహిళలే నిర్వహించాలని అన్నారు. అంతకుముందు ఇసుక ర్యాంపుల నిర్వహణ తీరు మరియు ఎదుర్కొంటున్న సమస్యలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక ర్యాంపులు నిర్వహించే మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారే ఉండాలని, బినామీలను ఎవరిని దరిచేరకుండా చూడాలని, ఇసుక సరఫరాకు సంబంధించిన ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేయాలని ఆయన మహిళలకు సూచించారు. మహిళలు ఇసుక ర్యాంపుల పూర్తి బాధ్యత తీసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన అన్నారు. ఇసుక ర్యాంపులు సొంతంగా నిర్వహించుకునే గిరిజన మహిళలకు సాంకేతిక సహకారం మరియు ఆర్థిక సహకారంతో పాటు మహిళలందరికీ తగిన శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక అధికారులను నియమించి వారి ద్వారా తగిన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన సొసైటీల పనితీరును చూసి మిగతా సొసైటీలు ఆదర్శంగా తీసుకునే విధంగా గిరిజన మహిళలు ఇసుక ర్యాంపులు సమర్థవంతంగా నిర్వహించుకోవాలని, ఇసుక ర్యాంపుల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసా స్పెషల్ ఆఫీసర్ మనిధర్ తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, వివిధ గ్రామాల నుండి వచ్చిన సొసైటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపాలి

- అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, జూన్ 16 – ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కార్యాలయలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు నేస్తంతో రైతులకు మేలు

-పినపాక ఎమ్మెల్యే పాయం, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 :



ప్రతి ఒక్క రైతుకు రైతు నేస్తంతో ఎంతో మేల ు జరుగుతుందనిపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం ప్రారంభోత్సవం కార్యక్రమాన్నివీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిందని, 9 రోజుల్లో రైతులకు రైతు భరోసా పంపిణీ పూర్తి అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతులకు తక్షణమే అందేలా వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తొలుత రైతు నేస్తం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో దమ్మపేట, అశ్వరావుపేట మండలాల రైతులు ముఖాముఖిగా మాట్లాడారు. ఒక రైతు తనకు 8 ఎకరాల పామాయిల్ తోట ఉందని, అన్ని ఖర్చులు తీయగా ఎకరానికి సుమారు రూ. 1.50లక్షలు లాభం వస్తుందని, అంతర్గత పంటల ద్వారా కూడా ఆదాయం వస్తుందని ముఖ్యమంత్రికి తెలిపారు. అశ్వారావుపేటలో పామాయిల్ తోటను సందర్శించాలని రైతులు కోరగా సందర్శిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్కమిషనర్ ప్రసాద్, డీటీ రామారావు, ఏవో రాహుల్రెడ్డి, ఏఈవో లక్ష్మణ్రావు తదితరులు పాల్గొన్నారు.



# వార్త కథనానికి స్పందన

-డీలర్ సమస్యను పరిష్కరించిన పౌరసరఫరాల శాఖ అధికారులు

అన్నపురెడ్డిపల్లి, జూన్ 16(ప్రభాతవార్త):



అన్నపురెడ్డిపల్లి మండలంలోని రేషన్ డీలర్ నగదు సమస్యపై తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు స్పందించారు. రాజాపురం(నరసాపురం)గ్రామపంచాయతీ లోని రేషన్ డీలర్ మారుతి రాఘవులు. గుంపెన గ్రామపంచాయతీలోని రేషన్ షాప్ ఇన్చార్జి డీలర్ బాధ్యతలను కొన్ని నెలలు నిర్వహించి. కమిషన్ రూపంలో వచ్చే



వార్త

పౌరసరఫరాల శాఖలో శ్రమ ఒకరిదైతే... నగదు ఇంకొకరికేలా ?

నగదు చేతికి దక్కక చింతిస్తున్న విషయంపై వార్త దినపత్రికలో ఖి పౌరసరఫరాల శాఖలో శ్రమ ఒకరిదైతే... నగదు ఇంకొకరికేలా ? ఖి" అను శీర్షికతో వార్త. సోమవారం ప్రచురితమైంది. పత్రికలో వెలువడిన వార్తకు ఉన్నతాధికారులు చొరవతో అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంకు పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ ఎన్ వెంకటేశ్వర్లు చేరుకొని. విచారణ జరిపి. డీలర్ రాఘవులు నగదు సమస్యను పరిష్కరించారు. అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో సమస్యలను వెలుగులోకి తెస్తూ...ముందుకు సాగుతున్న వార్తా దినపత్రిక యాజమాన్యంకు. స్థానిక విలేఖరికి. డీలర్ మారుతి రాఘవులు కృతజ్ఞతలు తెలియజేసాడు.



# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలి**
**-ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జూన్ 16, ప్రభాత వార్త :**



ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని, నిబంధనల ప్రకారం మనం ఏదైనా దరఖాస్తు పరిష్కారం చేయలేని సమయంలో కారణాలు తెలియజేస్తూ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు పక్కాగా ట్రాక్ చేయాలని, మండలాల పరిధి నుంచి వచ్చే సమాధానాలు ఎలా ఉంటున్నాయో క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కావాలని అన్నారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రజావాణి దరఖాస్తులను ఆన్ లైన్ చేస్తూ ట్రాక్ చేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పరిస్థితుల్లో రాలేని పక్షంలో ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి సోమవారం నాడు ప్రజావాణి తర్వాత వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో చాలా మంచి స్టాఫ్ ఉందని, భవిష్యత్తులో మంచి పని తీరు కొనసాగించాలని అన్నారు.వేంసూర్ మండలం బీరపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం జరుగుతుందని, వాటిని వెంటనే నిలిపివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వేంసూరు మండలం తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకొని రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం శ్రీరామ్ హిల్స్ ప్రాంతానికి



చెందిన వనమా ఉషారాణి ధంసలాపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 194 లో 2 ఎకరాల వ్యవసాయ భూమి 2008 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, ఆ భూమిని ఇతరులు ఆక్రమించారని, భూ భారతి చట్టం ప్రకారం ఆ పట్టా పాస్ పుస్తకం రద్దు చేసి తన పేరున పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు నిబంధనల ప్రకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరం బొక్కల గడ్డ 47వ డివిజన్ కు చెందిన చాట్ల సునీత తాను 15 సంవత్సరాలుగా కిరాయి ఇండ్లలో ఉంటున్నానని తనకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూర్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు నాగేశ్వర రావు తమ పంట పొలాలకు రామన్న చెరువు అలుగు నీటినీ మళ్లింపు చేసి నష్టం చేస్తున్నారని, నష్టం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం టౌన్ వార్త




## నగరంలో రహదారి ప్రమాదాల నిర్మూలన అవగాహన

**ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత సమాజానికి దోహదం**
**నగర ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు**

**క్రైమ్ ఖమ్మం జూన్ 16 ప్రభాతవార్త :**



ప్రతినిత్యం రహదారి ప్రమాదాల నిర్మూలన మీద దృష్టి పెట్టాలని ఖమ్మం టౌన్ ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు సూచించారు, సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో రిక్కా బజార్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయాల మీద కాకుండా సమాజానికి దోహద పడాలని వివరించారు, ప్రధానంగా హెల్మెట్లు సీటు బెల్టులు వంటి భద్రతా సామాగ్రి వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని సూచనలు చేశారు, వేగ పరిమితులను పాటిస్తూ డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోనులను ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయన్నారు యువత నడుస్తున్న సందర్భంలో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్లు మాట్లాడుతూ భరత్ ధ్యానంలో ఉంటూ ప్రమాదాలు గురవుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, చిన్న వయసులోని వాహనాలు నేర్పించడం వల్ల ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని విద్యార్థుల్లో క్రమశిక్షణ అల వర్చుకోవాలని పేర్కొన్నారు, ట్రాఫిక్ సిగ్నల్ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ సజావుగా సాగుతుందని తద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు, ఈ క్రమంలో నరక్షిత వైన వాతావరణాన్ని సృష్టించవచ్చని ప్రమాదాలనుకోవడం నివారించవచ్చని సూచనలు చేశారు,



నగరంలోని వివిధ రోడ్లపై ట్రాఫిక్ నేతలకు పాటించాల్సిన నిబంధనలపై వివిధ పద్ధతుల్లో కల్పించిన అవగాహనలను అధ్య యనం చేసుకొని జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ ,ఆర్ ఐ సాంబశివరావు, ఇన్స్పెక్టర్లు రవి, రాము, తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంస్థాగత ఎన్నికలు

**ఖమ్మం జూన్ 16,ప్రభాత వార్త:**

ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలోని ఆర్.జె.సి కృష్ణ నివాసంలో మూడో పట్టణ మున్నూరు కాపుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో త్రీ టౌన్ పట్టణమునకు చెందిన 13 డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగినది. వీరికి రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకునే అవకాశం కలదు. దీనిలో భాగంగా 3 టౌన్ ప్రాంతంలోని మున్నూరు కాపు ప్రముఖులు ఆర్.జె.సి కృష్ణ, కొత్త సీతారాములు, మెంతుల శ్రీశైలం, తాలూరు హనుమంతరావు, కనకం జనార్ధన్, గీత వెంకన్న, తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు, కనకం భద్రయ్య, సముద్రాల శ్రీను, జంగిలి రమణ, ఎస్సై రమణ, కుమ్మరికుంట్ల వెంకట రమణ, మూలగుండ్ల శ్రీహరి, గుండాల అప్పారావు, కిషన్ మొదలగు వారు హాజరైనారు. ఈ సందర్భంగా రాబోయే కాలంలో మున్నూరు కాపులు ఖమ్మం జిల్లాలో శక్తివంతంగా తయారు కావాలని దానిలో భాగంగా డివిజన్ నుండి రాష్ట్ర స్థాయి వరకు కొత్త కమిటీలను తయారు చేసుకోవాలని ప్రత్యేకంగా స్థానిక సంస్థల్లో అత్యధికంగా గెలుచుకొని



మున్నూరు కాపుల శక్తిని తెలియజేయాలని నిర్ణయించుకున్నారు

.17వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: పగడాల మోహన్ రావు, సెక్రటరి: సుంకర పుల్లారావు,

27వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మూగల శ్రీనివాస్, సెక్రటరి: ముత్యం రామకృష్ణ,

26వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: దేవరపల్లి ప్రసాద్, సెక్రటరి: సముద్రాల శ్రీను,

29వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మొగిలిసెట్టి అశోక్, సెక్రటరి: దేవరపల్లి సాయి ప్రసాద్

30వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: నూనె నందు, సెక్రటరి: అరవపల్లి వేణుగోపాల్,

31వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: యర్రా మల్లిఖార్జున్, సెక్రటరి: ఆవుల శ్రీను,

32వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: కుమ్మరికుంట్ల సత్యనారాయణ, సెక్రటరి: రాగవరపు ప్రసాద్

33వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మార్తా నరసింహారావు, సెక్రటరి: అల్లం వీరభద్రం

34వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: కోయల వీరభద్రం, సెక్రటరి: తోట రంగారావు

35వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మలిసెట్టి నరేష్, సెక్రటరి: వెన్నా పండు

36వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: వెనిగెళ్ల బాస్కర్, సెక్రటరి: బండి వెంకటేశ్వర్లు

46వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: వేముల సత్యనారాయణ, సెక్రటరి: బబ్బూరి చైత న్య

47వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మాటేటి రామారావు, సెక్రటరి: నాలం గోపి

48వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: షాబాసు వెంకట రమణ, సెక్రటరి: ఆకుల సత్యనారాయణ లను ఎన్నుకున్నారు.

# రైతు వేదికలలో రైతు నేస్తం



**1631 మంది రైతులకు విసి యూనిట్ల ప్రారంభం**

**రఘునాథపాలెం జూన్ 16 ప్రభాతవార్త**

రఘునాథపాలెం మండల పరిధిలోని రైతు వేదికలలో రైతు నేస్తం ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా 1631 రైతు వేదకలలో సోమవారం రైతుల అవగాహన కొరకు విసి యూనిట్లను ప్రారంభించే కార్యక్రమాన్ని రఘునాథపాలెం మండలంలోని రఘునాథపాలెం రాఘ్యా తండా, వివి పాలెం రైతు వేదికల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రైతు శిక్షణ కేంద్రం జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ఖమ్మం అర్బన్ ఏడిఏ కొంగర వెంకటేశ్వర్లరావు డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు , ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు రఘునాథపాలెం సొసైటీ అధ్యక్షులు తాతా రఘురాం, మండల తాసిల్దార్ శ్వేత, మండల ఎంపీడీవో అశోక్ కుమార్ , మండల వ్యవసా య అధికారి కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతిభ, వేదవ్యాస్, శివ కృష్ణ, శిరిన్మై, వెంకటేష్, వేదిత తదితరులు, గ్రామల గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొనడం జరిగింది, వివిధ గ్రామాల నుంచి రైతులు రైతు వేదికల నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మణుగూరు ఏరియా దుర్గా ఓబీ కంపెనీపై కఠినచర్యలు తీసుకోవాలి

**- ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఓసీ-4లో ఓబీ పనులు నిర్వహిస్తున్న దుర్గా ప్రైవేటు ఓబీకంపెనీ యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి సెక్రెటరీ వి.రాంగోపాల్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల వరుసగా దుర్గా ఓబీకంపనీలో కార్మికులు ప్రమాదాలభారిన పడుతున్నారన్నారు. యాజమాన్యం మాత్రం రక్షణసూత్రాలు పాటించకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ఈ నెల 15న బ్రేక్‌డౌన్ అయిన వోల్వో వాహనాన్ని లోడర్‌తో తరలించడానికి ప్రయత్నించగా వోల్వో రన్ అయ్యి ఇద్దరు కార్మికులకు కాళ్లుచేతులు విరిగి తీవ్రగాయాలు అయ్యాయన్నారు. వాహనాల తరలింపులో డ్రైవర్లు కాకుండా హెల్పర్లతో పనిచేయించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు నిర్వహిస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. రక్షణసూత్రాలు, నియమనిబంధనలు ఉల్లంగిస్తున్న దుర్గ ఓబీ ప్రైవేటు కంపెనీ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే అనేకమార్లు ఈ కంపెనీపై సింగరేణి యాజమాన్యానికి ఫిర్యాదుచేసినా ప్రయోజనం శూన్యమని ఆయన అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కఠినచర్యలు తీసుకోకపోతే ఏరియా గుర్తింపుసంఘంగా ఏఐటీయూసీ పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.




# మొట్లవాగు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 ః

మణుగూరు పట్టణంలోని మొట్లవాగు పూడికతీత పనులను సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వరదముంపుకు గురికాకుండా, ఇండ్లలోకి నీరు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రూ.20లక్షల వ్యయంతో మొట్లవాగు పూడికతీత పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పనులను శరవేగంగా పూర్తిచేయాలని అన్నారు. మండలంలో వాగుల పూడికతీత పనులకు సింగరేణి సంస్థ రూ.1కోటి 60లక్షల సీఎస్ఆర్ నిధులు ఇచ్చిందని ఈ పనులు వారంరోజుల వ్యవధిలోనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేష్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రమేష్‌బాబు, ఏఈ సక్రూ, తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్‌కమిషనర్ ప్రసాద్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా కమ్యూనిస్టులు

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 ః



నిరుపేదలకు అండగా కమ్యూనిస్టులు ఉంటారని, వారి హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు నిర్వహిస్తుంటారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బి.అయోధ్య అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం రాజీవ్‌గాంధీనగర్‌లో జరిగిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిపేదవానికి ఎర్రజెండా అండగా నిలుస్తుందని, అందరూ కమ్యూనిస్టులకు అండగా నిలవాలని అన్నారు. ఈ నెల 26న మణుగూరు కిన్నెరా కళ్యాణమండపంలో జరగనున్న మండల, పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని, ఈ మహాసభలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, కొత్తపల్లి సీతారాములు, పద్మ, సత్యనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీయూసీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**- జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 ః



ఈనెల 21, 22 తేదీల్లో నిజామాబాద్‌లో జరగనున్న టీయూసీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం స్థానిక టీయూసీఐ కార్యాలయంలో మణుగూరు ఏరియా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 21న భారీ కార్మిక ప్రదర్శన, బహిరంగసభ, 22న ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ఈ సభకు టీయూసీఐ ఆలిండియా అధ్యక్షులు అంబ్రీష్‌పటేల్ హాజరవుతారని, ఈ బహిరంగసభకు అన్నిరంగాల కార్మికులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మణుగూరు ఏరియా కార్యదర్శి మల్సూర్, జానయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, రాజేందర్, సంజీవరెడ్డి, భిక్షం, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకొరకు సెలక్షన్లు

**- మణుగూరు ఎంఈవో స్వర్ణజ్యోతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 ః

ఈ నెల 19న మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశాల కొరకు మండలస్థాయి సెలక్షన్లు నిర్వహించనున్నట్లు మణుగూరు ఎంఈవో స్వర్ణజ్యోతి తెలిపారు. ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 4వ తరగతి చదువుతూ ఉండాలని, సెప్టెంబరు 1, 2016 నుండి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా ఎత్తు, బరువు, 30మీటర్ల పరుగు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800మీటర్ల పరుగు, షటిల్‌రన్, మెడిసిన్ బాల్‌త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్‌ల్లో ఎంపికైన పిల్లలను జిల్లాస్థాయి సెలక్షన్లకు పంపడం జరుగుతుందని, ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు ఎవరైనా ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చునన్నారు. ముందుగా విద్యార్థులు తమపేర్లను వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఎంపికలకు వచ్చే వారు ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్, రెండు పాస్‌ఫోటోలు తీసుకొనిరావాలని, పూర్తి వివరాలకొరకు 9347604975 నెంబరులో సంప్రదించాలని ఆమె తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 ః



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు సోమవారం మణుగూరు, పినపాక, అశ్వాపురం మండలాలకు చెందిన 26మంది లబ్ధిదారులకు రూ.9.60లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**- సర్వే చేసిన భూములకు పట్టాలి ఇవ్వాల్సిందే**

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న**

పినపాక ప్రభాతవార్త, జూన్ 16:



పోడు భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల అటవీ శాఖ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పోడు రైతులతో కలిసి ఇ బయ్యారం క్రాస్ రోడ్ నుంచి ఉప్పాక బ్రిడ్జి వరకు, అటవీశాఖ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం



నిమ్మల వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన విధంగా ఎంతోకాలంగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలన్నారు. అటవీ అధికారుల దౌర్జన్యాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, పోడు దారులపైన దాడులు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,అటవీ అధికారుల దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోవడంతో పోడు రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పట్టాలు ఇవ్వకపోతే సిపిఎం పార్టీ తరఫున పోడు రైతుల అండగా ఉండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అదేవిదంగా గతంలో సర్వే చేసి పట్టాలు ఇవ్వని భూములకు పట్టాలు మంజూరు చేయడమే కాక,కొత్తగా సర్వే నిర్వహించి ప్రస్తుతం పోడు సాగు చేస్తున్న ప్రతి రైతుకు పట్టాల మంజూరు చేయాలన్నారు. పోడు సాగు చేసుకుంటున్న భూముల్లో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు ఆపాలన్నారు.ఎంతో కాలంగా భూమిని నమ్ముకొని వ్యవసాయం చేస్తున్న రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడులు సరైన పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడవి రమేష్, వందలాది మంది పోడు రైతులు పాల్గొన్నారు.

# ఆసనం ఆరోగ్యానికి సోపానం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 ః



ప్రతి ఒక్కరు యోగా ప్రక్రియలో భాగంగా వేసే ఆసనం ఆరోగ్యానికి సోపానమని ఏరియా డీజీఎం(వర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా శిక్షణ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు యోగా సాధన చేయాలని, యోగావలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఏకాగ్రతతో పాటు నూతనోత్సాహాన్ని పెంచుతుందన్నారు. తొలుత యోగా గురువు జె.సాంబశివరావు ఆదరివే యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(ఐఈ) సీహెచ్ సీతారాంబాబు, క్వాలిటీ విభాగం హెచ్‌వోడీ నాగరమేష్, డీవైఎస్ఈ పాత్రుడు, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, ఐటీ మేనేజర్ సాయిల సురేష్, డీవైఎస్ఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన డైరెక్టర్(పా) ను సన్మానించిన బీఎంఎస్ నాయకులు

**కొత్తగూడెం, జూన్ 16 – ప్రభాతవార్త:**

సింగరేణిలో నూతనంగా నియమితులైన డైరెక్టర్ (పర్సనల్ అడ్మినిస్ట్రేషన్) గౌతమ్ పోట్రును బీఎంఎస్ నాయకులు ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పి.మాధవ నాయక్, ఎస్‌సీఎంకేఎస్ బీఎంఎస్‌కు చెందిన నాయకులు మరియు కార్యకర్తలు డైరెక్టర్‌ని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం నాయకులను డైరెక్టర్‌కి పరిచయం చేశారు. సింగరేణి కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతూ, సంస్థ అభివృద్ధికి మరింత తోడ్పడాలని పి.మాధవ నాయక్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. పవన్ కుమార్, బి.రాంసింగ్, జీవి కృష్ణారెడ్డి, ఉట్ల గణేష్, బాలకృష్ణ,



బి.సుందర్ రావు, లచ్చిరాం, ఎ.ఠాకూర్, ఎం. మోహన్ రావు, డి.శ్యామ్, ఐ.నాగేశ్వరరావు, డి.నిర్మల, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ డైరెక్టర్(పా)గా బాధ్యతలు చేపట్టిన గ్రౌతమ్ పొట్రు

**కొత్తగూడెం, జూన్ 16 – ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థలో డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా)గా నియమితులైన గౌతమ్ పొట్రు సోమవారమున సింగరేణి ప్రధాన కార్యాలయములోని డైరక్టర్(పా) ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భముగా సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పిపి)కే. వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, డైరెక్టర్(పా) గ్రౌతమ్ పొట్రు, ఐఏఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ కవితా నాయుడు మరియు ఐఆర్, పిఎం వింగ్, ఈఆర్‌పి మరియు సూపర్ బజార్ ల అధికారులతో డిపార్ట్మెంట్ల వారీగా వారు నిర్వర్తించే పనులపై వివరాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జీఎం (పర్సనల్)ఐఆర్ పిఎం కవితా నాయుడు, జీఎం(పర్సనల్)ఆర్‌సి బెనెడిక్ట్ నికోలస్, జీఎం(పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్, హెచ్‌ఓడి ఈఈ సెల్ ఎండి సూపర్ బజార్ ఏజీఎం మురళీధర్, ఏజీఎం(పర్సనల్) పిఎం వింగ్ జి.రాజేంద్ర ప్రసాద్, డిజీఎం (పర్సనల్) ఐఆర్ వింగ్ అజయ్ కుమార్, డిజీఎం (పర్సనల్) వై.వి.ఎల్. వరప్రసాద్, ఎస్.వేంకటేశ్వర రావు, బి.రాజ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా రైతులు బాగా హుషారుగా ఉన్నారు

## - ఆదర్శ రైతు రామకృష్ణతో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**నేలకొండపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా రైతులు బాగా హుషారు గా ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం నేలకొండపల్లి రైతు వేదిక నందు వీసీ ద్వారా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న చెన్నారం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు మంకెన రామకృష్ణ తో సీఎం రేవంత్ రెడ్డి పై విధంగా వ్యాఖ్యానించారు. ఆదర్శ రైతు మంకెన రామకృష్ణ తన అనుభవాలను సీఎం కు, మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా రైతులు హుషారు గా ఉన్నారు, మీకేంటి వ్యవసాయ శాఖ, ఆర్థిక శాఖ, రెవిన్యూ శాఖ లు అన్ని మీకె ఉన్నాయి. ఇంకేమీ కావాలన్నారు. జిల్లా రైతులు పంటలు బాగా పండించి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పెటుబడి తో రైతులు లాభాదాయకమైన అన్ని రకాలపంటలు పండించాలని వెల్లడించారు. రైతులు వరి, అపరాలు సాగు చేసి ఆదర్శంగా ముందుకు సాగాలని ఆయన చెప్పారు. సీఎం, మంత్రులు చెప్పినట్లుగానే రైతులు ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, ఆదర్శ రైతుల అనుభవాలను తీసుకోవాలని ఆయన సూచించారు. ఖరీఫ్ సీజన్ లో పంటలు సమృద్ధిగాపండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ, జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య, ఏడీఏ బీ.సరిత, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు,



మండల వ్యవసాయ అధికారి ఎం రాధ, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, రైతు ప్రతినిధులు మన్నె కృష్ణారావు, బాజా నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, జి వి కృష్ణ ప్రసాద్, జెర్రిపోతుల అంజిని, సూరేపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో పూజలు... బోనమెత్తిన ఆడబిడ్డలు..

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 16(ప్రభాతవార్త):**



అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో కురుమలు ఆరాధ్య దైవమైన బీరప్ప, కామరతి విగ్రహ ప్రతిష్ట,కళ్యాణం ఈ నెల 2వ తేదీన ఎంతో ఘనంగా భక్తులందరూ నిర్వహించుకున్నారు. పదహారు రోజులు తరువాత రాజాపురం గ్రామంలోని ఆడబిడ్డలు బోనమెత్తుకొని మేళతాళాలతో సాంప్రదాయ నృత్యాలతో



ఎంతో సందడిగా దేవాలయం వద్దకు వెళ్లి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి బోనాలు సమర్పించారు.గ్రామంలో చిన్నారులు పెద్దలు ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# సత్తా చాటిన రొంపేడు బాలికల ఆశ్రమ పాఠశాల..

## - టెన్త్ ఫలితాల్లో 100 ఉత్తీర్ణత..

## - ఏజెన్సీలో నమ్మకం పెంచిన ఉపాధ్యాయులు..

**ఇల్లందు టౌన్, జూన్ 16, ప్రభాతవార్త:**




ఏజెన్సీలోని ప్రభుత్వ బడులు, ఆశ్రమ పాఠశాలలన్న ప్రజలకు అపనమ్మకం.. క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నా ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి.. అయితే ఇది గతం.. కానీ ప్రస్తుతం ఏజెన్సీలోని గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల అకుంఠిత దీక్ష, సహకారంతో విద్యార్థులు సత్తా చాటుతున్నారు. అందులో భాగంగా మండలంలోని రొంపేడు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 84 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈమధ్య విడుదల చేసిన పదో తారీకు తరగతి పరీక్ష ఫలితాల్లో 100 ఉత్తీర్ణులయ్యారు. దీంతో ఏజెన్సీ ప్రజల్లో, తల్లిదండ్రులలో నమ్మకం కుదిరినట్లు అయింది. అయితే దీని వెనుక ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రధానోపాధ్యాయుల కృషి, పట్టుదల మరువలేనిది. ఎప్పటికప్పుడు విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో మెరుగయ్యేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఇక్కడ విద్యాబోధన జరగడంతో పాటు వ్యక్తిత్వ వికాసం కోసం అనేక అంశాలను బోధించడం జరిగింది. పాఠ్యాంశాల బోధనతో పాటు క్రీడా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహించారు. అనుకున్న ఫలితాలను సాధించారు. ఈ ఫలితాలు ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖకు స్ఫూర్తిదాయకం కాగా ఉపాధ్యాయులను ఏజెన్సీ వాసులు కొనియాడుతున్నారు. ఇదే విధంగా తమ పాత్రను ఉపాధ్యాయులు కొనసాగించాలని పలువురు కోరుతున్నారు.



# ఘనంగా మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

**ములకలపల్లి జూన్ 16 ప్రభాతవాత :**



మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం పలువురు మాట్లాడుతూ మెచ్చా నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు. ఇలాంటి నాయకుడు మన నియోజక వర్గానికి ఎంతో అవసరమని అన్నారు. రానున్న రోజుల్లో ఈ నియోజకవర్గానికి మళ్లీ ఎమ్మెల్యేగా ఆయనను చూడాలనుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, మాజీ ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, తీళీళీ పార్టీ నాయకులు శనగపాటి సీతారాములు,పుష్పాల చందర్ రావు బండి కొమరయ్య,పుష్పాల సాయి, తుర్రం శ్రీను, సున్నం రాజు, తానం కృష్ణ, పొక్కిలి రాజు, బొర్రా రవి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకపురంలో రెవెన్యూ సదస్సు

అశ్వారావుపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్ఓఆర్ చట్టం భూ భారతి చట్టంపై సోమవారం మండలంలోని వినాయకపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులు రైతుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు గాను ప్రభుత్వం ఈ సదస్సులు ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదే విధంగా నారంవారిగూడెం పంచాయతీలో కూడా రెవెన్యూ అధికారులు భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లో కలిపి మొత్తం 598 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

## పామాయిల్ తోటలను సందర్శించనున్న రైతు బృందం

**- రైతాంగ సమస్యలపై క్షేత్ర సందర్శన**

**- సంఘ రాష్ట్ర నాయకులు పుల్లయ్య**

అశ్వారావుపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలు పై తెలంగాణ పామాయిల్ రైతు సంఘం ప్రత్యక్ష కార్యాచరణకు నడుం బిగించిందని తెలంగాణ పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ తో కూడిన బృందం మంగళవారం వేంసూరు, సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లోని పామాయిల్ క్షేత్రాలను, పరిశ్రమలను పరిశీలించడం తో పాటు వంధ్యత్వ మొక్కలతో పంట దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోయిన రైతులను పరామర్శించనున్నట్లు తెలిపారు. వంధ్యత్వ మొక్కలు సమస్య పై గత రెండేళ్ళుగా ఆయిల్‌ఫెడ్ యాజమాన్యానికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం రేవంత్ రెడ్డి లకు రాతపూర్వక విన్నపాలు ఎన్ని ఇచ్చినా చెవిటోడి ముందు శంఖం ఊదిన చందంగా వ్యవహరించారని అన్నారు. ఐఐఓపీఆర్ శాస్త్రవేత్తలు ప్రమేయం లేకుండానే ఇక్కడి అధికారులు మొక్కలు ఇష్టానుసారం రైతులకు మొక్కలు పంపిణీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళడానికి సంఘం ప్రత్యక్ష కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కావున పెద్ద ఎత్తున పామాయిల్ సాగు దారులు హాజరై పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కెటిఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హైదరాబాద్‌లో సోమవారం కలవడం జరిగింది. ఫార్ముల రేసింగ్ కేసులో అక్రమంగా నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో విచారణకు హాజరౌతున్న కెటిఆర్‌ను నియోజకవర్గం తరపున కెటిఆర్‌ను తెలంగాణ భవన్‌లో కలుసుకొని విశేష మద్దతు తెలిపారు. ఇదే క్రమంలో సోమవారం మెచ్చా పుట్టినరోజు సందర్భంగా కెటిఆర్ మెచ్చాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడి బడిబాట

దమ్మపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త :



అమ్మ మాట అంగన్వాడి బడి బాట మల్కారం సెక్టార్ రాచూరుపల్లి లో నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దమ్మపేట మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని హేవ సత్య పాల్గొన్నారు. 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యా విధానంలో భాగంగా మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయించుట, నూతన భోజన జాబితాలో భాగంగా ఎగ్ బిర్యానీ తో భోజనము, యుక్త వయసు బాలబాలికలకు పల్లి, మిల్లెట్ చిక్కిలను అందించారు. వారికి రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా జన్మదిన వేడుకలు

దమ్మపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త :



అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మెచ్చ నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు అందరూ కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయంగా మంచి పదవులు అధిరోహించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దొడ్డ రమేష్, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, మండల పార్టీ రైతు సంఘం అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపిటీసీ జలగం వాసు నాయకపాడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీను, అబ్దుల్ జిన్నా, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, పాకనాటి శ్రీను, యార్లగడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపికలు

**- ఎం ఈ ఓ కీసరలక్ష్మీ**

దమ్మపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త :

మండల పరిధిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ క్రీడల పాఠశాల హాకీంపేట్ ,కరీంనగర్, అదిలాబాద్ లలో ఈ విద్యా సంవత్సరానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ కీసరి లక్ష్మీ తెలియజేశారు. దరఖాస్తు చేసుకోవడానికి ప్రతి కాంప్లెక్స్ నుండి పీడి, పీఈటీలు సహకరించాలని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే మండల ,జిల్లా, రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. మండల స్థాయి ఎంపికలు ఈనెల 19వ తేదీన దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో జరుగుతాయన్నారు. 8 నుండి 9 సంవత్సరాల వయసు కలిగిన వారై ఉండాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల పిడి, పి ఈ టి లు, కె.రామనాథం, కె.పవన్ కుమార్, కె.భద్రయ్య, కృష్ణ, మల్లేష్ రామారావు తదితరులు పాల్గొన్నారు.






## రైతు భరోసా ప్రారంభం

దమ్మపేట రూరల్ జూన్ 16 ప్రభాతవార్త:



మల్లారం రైతు వేదికలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమాన్ని రైతులందరూ కలిసి వీక్షించారు.రైతు భరోసా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల ఉద్దేశించి ప్రసంగించారు.రైతు భరోసా పథకం ముఖ్యమంత్రి ప్రారంభించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 48.231 రైతులకు 91.71 కోట్లు వారి ఖాతాలో వేసే ప్రక్రియ మొదలైంది మండల వ్యవసాయ అధికారి ఏవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రతి మంగళవారం రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసారమయ్యే కార్యక్రమాలను రైతులు వీక్షించవచ్చు అన్నారు. దీని ద్వారా రైతులు అధునాతన పద్ధతులను తెలుసుకొని వ్యవసాయంలో లాభాలు పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో ఏడిఏ రవికుమార్ ఆజోల ప్రాముఖ్యత, బయోచ్చా తయారీ విధానం, కంపోస్ట్ నాడేప్ పద్ధతిలో తయారీ, ఇంకుడు గుంతల ప్రాముఖ్యత, నీటి గుంటల ఏర్పాటు, మునగ సాగుతో లాభం వర్షాధారపోడు పట్టా భూముల్లో వెదురు సాగు విధానం, జీవామృతం ఆవశ్యకత మొదలైన విషయాల గురించి రైతులకు ప్రదర్శన ద్వారా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వాసం రాణి, రైతులు చిన్న శెట్టి యుగంధర్, శ్రీరాములు ప్రసాద్, బుద్దే కోటేశ్వరరావు, ఆళ్ల వెంకటేశ్వరరావు, పగడాల రాంబాబు, చిన్నశెట్టి చిట్టిబాబు, అశ్వారావుపేట నియోజకవర్గం ప్రత్యేక అధికారి నాగలక్ష్మి ,ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీఈవో రామారావు, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్

దమ్మ పేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త :




వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు పొట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. డాన్ టు డస్క్ లో భాగంగా దమ్మ పేట అయ్యప్ప స్వామి దేవాలయం ముందు స్వాగత నేమ్ బోర్డు, ప్రారంభించారు. అనంతరం బంజారా కాలనీలో ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేశారు.వాసవి భవన్ లో ఆర్మీ జవాన్ మహేష్ ను సన్మానించారు. తదుపరి నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ దమ్మపేట వాసవి క్లబ్ వారు నిర్వహించిన సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆశీస్సులు పొందాలన్నారు. ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన దమ్మపేట వాసవి క్లబ్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఖి ఆర్డినేటర్స్ ధారా మల్లికార్జునరావు, అత్తులూరి పురుషోత్తమరావు, రీజనల్ చైర్మన్ బోగవల్లి రాంబాబు, వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు మండవల్లి సురేష్, కార్యదర్శి చారు గుండ్ల ప్రదీప్, కోశాధికారి దొడ్డ వినోద్, మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రజా పాలన ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**- రైతు నేస్తం కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

**- సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమంలో భారీగా పాల్గొన్న రైతులు, ప్రముఖులు**

కామేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా సోమవారం సాయంత్రం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ఆవిష్కరణ, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, కొమ్మినేపల్లి, పాత లింగాల రైతు వేదికలలో ఆయా క్లస్టర్ పరిధిలో ఉన్న రైతులు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం లో వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ మెంబర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ద మ్మాలపాటి సత్యనారాయణ, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు బావ్ సింగ్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, రైతులు వింజం నాగభూషణం, గుజ్జర్లపూడి రాంబాబు, కొమ్మినేపల్లి రైతు వేదిక లో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హ నుమంతరావు, రైతులు యలమద్ది అప్పారావు, ఎంపీడీవో జి. రవీందర్, ఎం పి ఓ పి. ప్రభాకర్ రెడ్డి, కామేపల్లి రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి, రైతులు పోలూరి రామచంద్రయ్య, నల్లమోతు వెంకటనరసయ్య నల్లమోతు లక్ష్మయ్య, దీవెల రంగయ్య, కొమ్మినేని భద్రయ్య, కొర్ర రాములు, అజ్మీరా రామదాస్, భూ క్య సీతారాములు, అజ్మీర శంకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు బి. శ్రీ కన్య, ఏ. రవికుమార్, జి. ఉష, బి. జగదీశ్వర్, జి. దీపక్ రెడ్డి, బి. భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు

**- లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలి**

**- అర్హులైన వారందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు**

**- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

కామేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:



కామేపల్లి మం డలం జోగ్గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్, రైతు కమిషన్ స భ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు మేళ తాళాలతో పూల మాలలతో, టపాసులు కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవ త్సరాల టిఆర్ఎస్ పాలనలో కామేపల్లి మండ లానికి ఒక గృహం కూడా మంజూరు చేయలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చెప్పిన విధంగా ఇందిరమ్మ ఇళ్లను కామేపల్లి మండలా నికి 532 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశా రన్నారు. అన్ని గ్రామాలలో పార్టీలకతీతంగా పేదవారికి ఇండ్లు ఇవ్వటం జరిగిందని, వారం దరూ త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలని కోరారు, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ పాలనలోనే అందుతాయని, చెప్పిన విధంగానే సంవత్సరన్నర కాలంలోనే సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగిందని, ధరణిరద్దుచేసి, భూభారతి ప్రవేశపెట్టి, రైతులకు పెద్ద ఎత్తున దీని ద్వారా మేలు జరుగుతుందని పేర్కొన్నారు, త్వరలోనే రాజీవ్ యువ వికాసం, రైతులందరికీ రైతు భరోసా కల్పిస్తుందని, సన్న వడ్లు వేసిన ప్రతి రైతుకి వేసంగి పంటకు అందరికీ కూడా బోనస్ ఇవ్వడం జరిగిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి, సన్న బియ్యంతో భోజనం కడుపునిండా సంతోషంతో తింటున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే స్థానిక సం స్థల ఎన్నికల్లో సర్పంచ్ లు, ఎంపీటీసీ, జడ్పిటిసి ను గెలిపించుకోవాలని నాయకులను, కార్యక ర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, సొసైటీ చైర్మన్ లు ధనియాకుల హను మంతరావు, పుచ్చకాయల వీరభద్రం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయ ణ, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జలపూడి రాంబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్ల వేణు, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావు సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, హట్కర్ శంకర్, నాయకులు దేవుళ్ళ రామకృష్ణ, మాజీ సర్పం చులు, మాజీ ఉపసర్పంచ్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు జరపల రవీందర్, జరపల రాజేష్, పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్, పంచాయతీ సిబ్బంది జర్పుల హేమ్లు, తిలక్, జర్పుల భీముడు తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతువేదికల్లో ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్స్

వైరా, జూన్16, ప్రభాతవార్త:

వైరా మండలంలోని ఖానాపురం, కొండకొడిమ, వైరా రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల శ్రేయస్సు కొరకు ఈ వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేయడం జరిగింది. అదేవిధంగా గౌరవ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ రైతుల కొరకు అధిక నిధులు తెలంగాణ ప్రభుత్వం కేటాయిస్తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు అందరూ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా తహశీల్దార్ శ్రీనివాస్, వైరా ఎంపిడివో సరస్వతి, వైరా వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారులు సపావత్ సైదులు, పరిటాల వెంకటనర్సయ్య, మేడా రాజేష్, ఆలూరి వాసంతి, వెంపటి కీర్తి, పంచాయతీ సెక్రటరీ వెంకటరమణ, రవీందర్, రైతులు షేక్ లాల్‌మహ్మద్, షేక్ మౌలాలి, వీరపనేని కిషోర్, నర్వనేని అశోక్, కొల్లి శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## శేగిరెడ్డి నారాయణరెడ్డికి నివాళులర్పించిన నాయకులు

తల్లాడ, జూన్ 15, ప్రభాతవార్త



ప్రవాస భారతీయుడు శేగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తండ్రి శేగిరెడ్డి నారాయణరెడ్డి ఇటీవల మృతిచెందగా ఆయన చిత్రపటానికి కలకొడిమ సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు అన్నెం కోటిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ పోతురాజు కోటయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు శ్రీనివాసరెడ్డి, ఆయన సోదరుడు సామిరెడ్డిలను పరామర్శించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రైతుల కోసమే భూభారతి చట్టం

**- కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్**

తల్లాడ, జూన్ 15, ప్రభాతవార్త



రైతుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవడమే కోసం సదస్సులకు శ్రీకారం చుట్టిందని కల్లూరు ఆర్డిఓ రాజేంద్రగౌడ్ వెల్లడించారు. సోమవారం మండల పరిధిలోని రంగం బంజర్ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ ధరణిలో కాని రైతుల భూ సమస్యలు భూ భారతిలో చేయడానికి ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించిందని, అర్హులైన వారందరికి పట్టాదార్ పాస్‌పుస్తకం వచ్చేలా రూపకల్పన చేయడం జరిగిందని వివరించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో రైతుల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని వివరించారు. గొల్లగూడెంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ వి. సురేష్‌బాబు, ఇంఛార్జి డిటి స్టాలిన్, గిర్దావర్‌లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, ఎఎస్ఓ మధు, సిబ్బంది షేక్ రహీం, జాన్‌షరీఫ్, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వీడియో కాన్ఫరెన్స్‌కు అనూహ్య స్పందన

**- పాల్గొన్న ఆర్డీఓ, మండల స్థాయి అధికారులు**

తల్లాడ, జూన్ 15, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం తల్లాడ, మల్లారం, కుర్నవల్లి రైతు వేదికలలో నిర్వహించారు. సీఎం ప్రసంగాన్ని అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు. మల్లారంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డిఓ రాజేంద్రగౌడ్, తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, తల్లాడలో ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, కుర్నవల్లిలో ఏఓ ఎండి. తాజుద్దీన్ పాల్గొనగా, ఈ కార్యక్రమంలో నాయకులు కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, ఎర్రి నరసింహారావు, అయినాల రామలింగేశ్వరరావు, కటికి కిరణ్‌కుమార్, పిచ్చయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో కెఎస్ఎం విద్యార్థుల విజయభేరి

తల్లాడ, జూన్ 15, ప్రభాతవార్త

తెలంగాణ ఇంటర్ బోర్డు ప్రకటించిన ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో కెఎస్ఎం విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. ఎంపిసి ఇంగ్లీష్ మీడియం జూనియర్ విభాగంలో తాళ్ళూరి ప్రవీణ్ 470 మార్కులకు 467 మార్కులతో మండలంలో ప్రథమ స్థానాన్ని సాధించగా, జి. శిరీష 465, టి. రేవతి, జే హాన్సిక 462, ఎస్‌కె. ఆశిక్ బాబు 460, జి. నవ్యశ్రీ 460, బైపిసి విభాగం నుండి టి. నీలిమ, ఎస్‌కె. రిజ్వానా 500 మార్కులకు గాను 461 మార్కులు సాధించింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కెఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, కళాశాల ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, అధ్యాపక బృందం అభినందించారు.

# కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపుకు సైనికుల్లా పని చేయాలి...

**- ప్రభుత్వ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలి..**

**- ముఖ్య కార్యకర్తల సమావేశంలో డాక్టర్ మట్ట**

*సత్తుపల్లి జూన్ 16 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో త్వరలో జరగనున్న సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో జై బాపు,జై భీమ్, జై సం విధాన్, కార్యక్రమం, లో భాగంగా సత్తుపల్లి, ఏంసూరు, పెనుబల్లి, మండలాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఇటీవల అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి మోనం పాటించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఇటీవల ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు ఏఐసీసీ అధిష్టానానికి, టీపీసీసీ అధిష్టానానికి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ మట్టా దయానంద మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చే నెలలో నిర్వహించ తలపెట్టిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమైన నాయకుల్ని పోటీలో నిలబెట్టే విధంగా కార్యకర్తలు నాయకులు ఐకమత్యంగా ఉండి ఎన్నుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, వర్గ విభేదాలు లేకుండా అన్ని గ్రామాల్లో మూడు రంగుల జెండా ఎగరవేయాలని ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కార్యకర్తలను



నాయకులను కోరారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గడపగడపకు ప్రతి కార్యకర్త, నాయకులు తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని డాక్టర్ దయానందు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు టౌన్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, తోట సుజలా రాణి, మందపాటి పద్మావతి జ్యోతి, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి, దొడ్డ శ్రీనివాసరావు, మానుకోట ప్రసాదు, పింగళి శామ్యూల్, కమల్ పాషా, దూదిపాల రాంబాబు, మూడు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరైయ్యారు.

# రైతు నేస్తం విజయవంతం...

*సత్తుపల్లి జూన్ 16 ప్రభాతవార్త :*

ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న దృష్టియా రాష్ట్రంలోని రైతాంగాన్ని వ్యవసాయ పంటలపై దృష్టి కేంద్రీకరించాలని ముందుస్తగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం వీడియో ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికలో దిగ్విజయంగా నిర్వహించి రైతుల నుంచి పలు విషయాలను తెలుసుకోని ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ రకాల పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో ద్వారా వివరించడం జరిగింది. సత్తుపల్లి మండలం కొత్తూరు, సదాశివుని పాలెం, కాకర్లపల్లి, గ్రామాల్లోని రైతు వేదికలలో ఈ రైతు నేస్తం కార్యక్రమం దిగ్విజయంగా నడిచింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వ్యవసాయ శాఖ ఏడి ఏ శ్రీనివాస్ రెడ్డి, ఏవో శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగొల్ల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, రైతులు చెల్లగొల్ల నరసింహారావు, దూదిపాల రాంబాబు పింగళి శామ్యూల్ తదితరులతోపాటు అధికారులు రైతులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ ప్రారంభించిన ఖమ్మం ఎస్ఈ

*సత్తుపల్లి జూన్ 16 ప్రభాతవార్త :*

సత్తుపల్లి మండలం బుగ్గపాడు సబ్ స్టేషన్కు వచ్చే మెయిన్ 33 కెవి లైన్ కి అంతరాయం కలిగినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలక్కుండా ప్రత్యామ్నాయంగా బుగ్గపాడు నాగుపల్లి గ్రామాల మధ్యలో సబ్ స్టేషన్ 2.85 కి మీ 33 కెవి లింక్ లైన్ ను ( ప్రత్యామ్నాయ లైన్ ని ) ఖమ్మం విద్యుత్ సూపర్నెంట్ ఇంజనీర్ ( ఎస్ ఈ ) ఈ శ్రీనివాస చారి సోమవారం ప్రారంభించారు. ఈ ప్రత్యామ్నాయ 33 కెవి లైన్ ప్రారంభించడంతో భవిష్యత్తులో రైతాంగానిక ప్రజలకు విద్యుత్తు సరఫరా లో ఏ విధమైన అంతరాయం కలక్కుండా విద్యుత్తు శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ, ఏ డి ఈ, ఎల్ రాములు, ప్రసాద్ బాబు, గంగారం ఏఈ ఏ కావ్య, లైన్ ఇన్స్పెక్టర్ ఈ రామారావు, లైన్మెన్



ఎస్ కే ఇస్మాయిల్, అసిస్టెంట్ లైన్మెన్ ఏ కృష్ణ, ఆపరేటర్ బి వెంకటేశ్వరావు, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# ఏరియాలో పర్యటించిన చీఫ్ లైజన్ ఆఫీసర్ కమిటీ

*రుద్రంపూర్, జూన్ 16 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియా లో రోస్టర్ రిజిస్టర్ వెరిఫికేషన్ లో భాగంగా పర్యటించిన చీఫ్ లైసన్ ఆఫీసర్, కమిటీ సభ్యులు మరియు ఏరియా లైసన్ ఆఫీసర్ సింగరేణి సంస్థ ఎస్సి ఉద్యోగుల చీఫ్ లైసన్ ఆఫీసర్ మణుగూరు ఏరియా జిఎం డి. రామచందర్ ఆధ్వర్యంలో ఎస్సి కమిటీ సోమవారం రోస్టర్ రిజిస్టర్ వెరిఫికేషన్ కొరకు కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయమునకు విచ్చేశారు. ఈ సంధర్భముగా కొత్తగూడెం ఏరియా యాక్టింగ్ జిఎం ఎం.రమేష్ వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం చీఫ్ లైసన్ ఆఫీసర్ మణుగూరు ఏరియా జిఎం డి. రామచందర్, రోస్టర్ పాయింట్ వెరిఫికేషన్ సభ్యులు కొత్తగూడెం ఏరియా ఎస్సి ఉద్యోగులకు పదోన్నతులకు సంబంధించిన రోస్టర్ పాయింట్ రిజిస్టర్ లను తనిఖీ చేసి రోస్టర్ రూల్ ప్రకారం పదోన్నతులు జరుగుతున్నా యో లేదో అని సంబంధిత అధికారులతో సమీక్షించి రోస్టర్ రిజిస్టర్ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా డిజిఎం(పర్స నల్) గామలపాటి వెంకట మోహన్ రావు వారికి కావలసిన




అన్నీ వివరాలను అందించారు. ఈ కార్యక్రమములో చీఫ్ లైసన్ ఆఫీసర్, మణుగూరు ఏరియా జిఎం డి. రామచందర్తో పాటు ప్రెసిడెంట్ డాక్టర్ ఈ. రాజేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ ఎం. వేంకటేశ్వర రావు, జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వర రావు, కొత్తగూడెం ఏరియా లైసెన్ ఆఫీసర్ కలువల చంద్రశేఖర్,యాక్టింగ్ జిఎం ఎం.రమేష్, డిజిఎం(పర్స నల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డివై పిఎం గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు మజ్జి.మురళి, మొహమ్మద్ మాథీన్ హుస్సైన్, సెంట్రల్ కమిటీ మెంబర్స్ పోనగంటి అంకుస్, బందెల విజేందర్, జే. మల్లేష్, రొంటల సురేష్, ఎన్.శ్రీనివాస్, ఎం. రామకృష్ణ, కే.ఆంజనేయులు, బి. వెంకటేశ్వర్లు, ఇతర కమిటీ సభ్యులు ఉన్నారు.




# సర్కారు బడిలో ప్రభుత్వ టీచర్ల పిల్లలు

*సత్తుపల్లి జూన్ 16 ప్రభాతవార్త :*



ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పిల్లలను ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ లలో చేర్పించి చదివించడం చూస్తున్నాం కానీ భార్యాభర్తలు ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా చేస్తూ వారి పిల్లలను సత్తుపల్లిప్రభుత్వ పాఠశాలలో చేర్పించి చదివిస్తున్నారు. వివరాల్లోకెళ్తే పట్టణంలోని అయ్యగారి పేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎం అరుణకుమారి, జట్టయ్య దంపతుల పుత్రుడు పి నాగ కృష్ణ తేజ ను జడ్పీహెచ్ఎస్ సత్తుపల్లి ఓల్డ్ యుపిఎస్ లో ఆరవ తరగతి లో సోమవారం తల్లిదండ్రులు చేర్పించడం జరిగింది. పెద్ద కుమారుడు కార్తీక్ ఈ స్కూల్లోనే చేరి ఎనిమిదో తరగతి చదువుతున్నారు. హైస్కూల్లో పిల్లల్ని చేర్చినందుకు పాఠశాల హెడ్మాస్టర్ సిబ్బంది వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్

*సత్తుపల్లి జూన్ 16 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మున్సిపాలిటీలోని జవహర్ నగర్ కాలనీలో ప్రభుత్వం పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలని మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనితీరును సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు సోమవారం పరిశీలించారు. ఈ కాలనీలో గత పది సంవత్సరాల నుంచి ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న పేదవారికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయ్ కుమార్లు దాదాపు 80 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి ఇల్లు నిర్మాణాలను గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు మార్కింగ్ ఇవ్వడం జరిగింది. గృహ నిర్మాణ శాఖ నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు నిర్మించాలని, నిబంధనల కు విరుద్ధంగా నిర్మిస్తే ప్రభుత్వం ఇచ్చే డబ్బులు వారికి నిలుపుదల చేస్తుందని చైర్మన్ వారికి సూచించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం కాకముందే ఇళ్లను వేగవంతంగా నిర్వహించుకోవాలని లబ్ధిదారులకు చైర్మన్ దోమ ఆనంద్ బాబు సూచించారు. అదేవిధంగా జోహార్ నగర్ కాలనీలోని, జంగాల కాలనీలో, మంచినీటి కొరత ఉన్న దృష్ట్యా సంబంధిత మిషన్ భగీరథ వాటర్ లైన్ సిబ్బందిని మున్సిపల్ సిబ్బందిని కాలనీలోకి పిలిపించి పరిష్కరించాలని వారికి సూచించారు. అలాగే వాటర్ లైన్ లేని చోట కొత్త లైన్లు వేసి,పైపులు డ్యామేజ్ అయినా చోట సరిచేసి త్రాగునీటి సమస్య



వరిష్కరించాలని సిబ్బందికి చైర్మన్ దోమ ఆనంద్ బాబు నవాచించారు. మున్సిపల్ సిబ్బంది మిషన్ భగీరథ సిబ్బంది స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలి

- ఇంగ్లీష్ మీడియంతో పాటు సౌకర్యాలు కల్పించాలి
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి
- భూక్యా వీరభద్రం డిమాండ్



**కూసుమంచి, జూన్ 16 (ప్రభాతవార్త) :** గిరిజన తండాలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ విద్యతో పాటు కనీస సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం మండలపరిధిలో లాల్ సింగ్ తండా ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి కావాలంటే కనీస సౌకర్యాలు టీచర్ పోస్టులు తాగునీటి సౌకర్యం మౌలిక ఏమైనా సౌకర్యాలు కల్పిస్తే అభివృద్ధి అవుతాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు కేటాయించి పేదవిద్యార్థులకు విద్యను అందించడానికి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, ఇంగ్లీష్ టీచర్లతో పాటు పీఈటీ పోస్టులు కావాలని విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు. మౌలికమైన సమస్యల పరిష్కారాన్ని ప్రభుత్వం చూపాలని తగిన స్థాయిలో నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు రామచంద్ర, సిద్ధూ, బాదావత్ సైదులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు

**నేలకొండపల్లి, జూన్ 16 ప్రభాతవార్త :**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిపార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. సోమవారం రాయగూడెం గ్రామంలో బిజెపి పార్టీ బూత్ అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద లబ్ధిదారులకు కిట్టులను మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అందజేశారు. అంతకు ముందు కొంగర గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన ఐదు కుటుంబాల వారు మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. బిజెపిలో చేరిన వారందరికీ పార్టీ కండువాలను ఆయన కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఆయన చెప్పారు. మండలంలో బిజెపి పార్టీ బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులు కొండా హర్షవర్దన్ , మండల ప్రధాన కార్యదర్శి మల్లేబోయిన గోవిందరావు, మండల కార్యదర్శి పి.శేషగిరి, మండల సీనియర్ నాయకులు కాళంగి వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యం

- మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి
- తిరుమలాయపాలెం, బీరోలు, దమ్మాయిగూడెం రైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభం
- శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, సలహాల మేరకు పంటలను పండించి అధిక దిగుబడులు సాధించాలి



**తిరుమలాయపాలెం, జూన్ 16 (ప్రభాతవార్త) :** రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలందించడం కోసం రైతు నేస్తం కార్యక్రమం ఎంతగానో మేలు చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ లో అన్నారు. సోమవారం తిరుమలాయపాలెం మండలం బీరోలు, తిరుమలాయపాలెం, తమ్మాయిగూడెం గ్రామాల్లోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవం మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం, రైతాంగానికి సీఎం రేవంత్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసారం అయ్యే వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, సలహాల మేరకు పంటలను పండించి అధిక దిగుబడులను సాధించే విధంగా రైతులు కృషి చేయాలన్నారు. ప్రతి మంగళవారం 'రైతు నేస్తం' ద్వారా రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖీ చర్చలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఆదర్శ రైతుల అనుభవాలు, వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను అన్నదాతలకు తెలియజేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.కె సిలార్ సాహెబ్, మండల తహసిల్దార్ లూథర్ విల్సన్, రైతులు పాల్గొన్నారు.

# వాసవీక్లబ్‌సేవలు అభినందనీయం

- ఇంటర్నేషనల్ కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ ప్రెసిడెంట్ బండారు వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 :** మణుగూరులో వాసవీక్లబ్ వనితావైభవం సంయుక్తంగా అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఇంటర్నేషనల్ కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ ప్రెసిడెంట్ బండారు వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో డాన్‌టూడన్స్క్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతంలో క్లబ్‌సేవలు ఎంతో అమోఘమని, అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేపాక రాజమనోహర్, మిర్యాల శ్రీలత, మిట్టపల్లి శ్యామ్, అంజలి, దోసపాటి స్వర్ణ, బండారు నర్సింహారావు, విశ్వనాథగుప్త, శేషుబాబు, దోసపాటి నాగేశ్వరరావు, వనమా లక్ష్మీనారాయణ, దింటకుర్తి బ్రహ్మయ్య, కృష్ణమూర్తి, రమేష్‌బాబు, ధర్మారావు, మోహన్‌రావు, సూర్యం, నాగరత్నమణి తదితరులు పాల్గొన్నారు.




# జోరుగా ఖరీఫ్ సాగు పనులు

**తిరుమలాయపాలెం, జూన్ 16 (ప్రభాతవార్త) :** తొలకరి ముందస్తు వానలతో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో రైతన్నలు సాగు పనుల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ముందస్తు వానలు తెచ్చిన సంబరంతో పంట దిగుబడులపై కూడా కొండంత ఆశతో అన్నదాతలు నాగళ్లు పట్టి చలో బసవణ్ణ అంటూ ఉత్సాహంగా ముందుకు కదులుతున్నారు. రైతన్నలు ఈ సీజన్ లో వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ వంటి పంటలు వర్షాధారిత పంటలు, కాబట్టి రుతుపవనాలపై ఆధారపడి పండిస్తారు. ఈ పంటలను సాధారణంగా జూన్ నుండి అక్టోబర్ వరకు పండిస్తారు.ఈ ఖరీఫ్ సీజన్ లో ముందుగా పత్తి పంటతో సాగును ప్రారంభిస్తారు. ఈ పంటలు భారతదేశంలో ముఖ్యమైన ఆహార పంటలు మరియు ఆర్థికంగా కూడా చాలా ముఖ్యమైనవి కాబట్టి రైతన్నలు ఎక్కువ ఈ పంటలపై ఆధారపడి పండిస్తారు. వ్యవసాయ అధికారులు కూడా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో, రైతులు ఈ ఖరీఫ్ సీజన్ లో మంచి పంట దిగుబడిని సాధిస్తారని భావిస్తున్నారు.



# స్వేరో కమిటీ పాలేరు అధ్యక్షులుగా కొండ్రు రామచంద్రు.!


**తిరుమలాయపాలెం, జూన్ 16 (ప్రభాతవార్త) :**



డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ తలపెట్టిన లక్ష సాధన కార్యక్రమం సందర్భంగా, రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బల్లుగి దుర్గయ్య, ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు ఎర్రుల ప్రసాద్, ఈదయ్య, రమణ, ఐలపోంగు వెంకన్న ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం స్వేరో కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా కొండ్రు రామచంద్రును ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షులు జె.ఉమ, జనరల్ సెక్రటరీ ఎన్. నాగేందర్, కోశాధికారి సల్మానరాజు, అధికార ప్రతినిధి మాగి వెంకన్న, జాయింట్ సెక్రటరీ పి. నరసింహా, ఆర్గనైజేషన్ సెక్రటరీ జి. నర్సయ్య, ఈసిమెంబెర్స్ బాలరాజు, సుధాకర్, కాంతారావు, రామాంజనేయులును ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఎంఈఓ

**నేలకొండపల్లి జూన్ 16 ప్రభాతవార్త :**




వివిధ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్ లను సోమవారం నేలకొండపల్లి మండల మానవ వనరుల కేంద్రం నందు ఎంఇఓ. బి.చలపతిరావు పంపిణీ చేశారు. ఆయా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా నోటు పుస్తకాలను పాఠశాలల హెచ్ఎం లకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగారెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాసరావు, సిఆర్పి మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**సీఎం రేవంత్ రెడ్డి**

**సంవత్సరంన్నర కాలంలో రైతుల సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం**

**నేటి నుండి 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ**

**రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం బ్యూరో, జూన్ 16: ప్రభాతవార్త**

లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి హాజరయ్యారు.ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికల్లో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని, గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని, మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల 984 మంది రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు భీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలల్లో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ, మనం చేసిన రుణమాఫీపై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నా యని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు ఖర్చు తప్పుతుందని, భూ సారం పెరుగుతుందని అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చుని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు. సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జొన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాకు సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1119 కోట్లు, రైతు భీమా క్రింద 2181 కోట్ల రూపాయలు, 200 కోట్లకు పైగా పంట నష్ట పరిహారం, 16 వేల 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల కింద మొత్తం 70 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్లు రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7 వేల 625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తున్నది తెలంగాణ రైతు అని అన్నారు. సీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూదేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. నేలకొండపల్లి రైతు వేదిక నుంచి రైతు ఎం. రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఇంటరాక్ట్ అయ్యారు. రైతు నేస్తం కార్యక్రమం లో జరిగిన 57 ఎపిసోడ్స్ మిస్ కాకుండా హాజరయ్యానని అన్నారు. వ్యవసాయ శాఖ అనుబంధ రంగాల శాస్త్రవేత్తల ద్వారా అందించే విజ్ఞానం రైతులకు చాలా ఉపయోగపడు తుందని అన్నారు. వ్యవసాయ విస్తరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో బాగుందని తమిళనాడు బృందం కూడా వచ్చి స్టడీ చేసి వెళ్లిందని అన్నారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ రాష్ట్రంలో ముఖ్యమైన రెవెన్యూ, ఆర్థిక, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ఖమ్మం జిల్లాలో ఉన్నారని, రైతులు మంచి లాభసాటి పంటలు పండించాలని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రైతు భరోసా నిధులను రైతు ఖాతాలలో బదిలీ చేసే కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.వీడియో సమావేశం అనంతరం రైతు వేదికలో హాజరైన రైతులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సీఎం సూచనల మేరకు ప్రభుత్వం అందించే రైతు భరోసా పెట్టుబడి డబ్బులతో రైతులు అన్ని రకాల పంటలు సాగు చేయాలని అన్నారు. ఆదర్శ రైతులచే రైతు వేదికలలో వారి అనుభవాలు పంచుకునే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

---

## గొంతెండుతున్న గిరిజనం..

**పేరుకే మిషన్ భగీరథ పథకం**

**అలంకార ప్రాయంగానే మంచినీటి ట్యాంకులు**

**పనిచేయని చేతిపంపులు**

**పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు**

**చర్ల ,జూన్ 16,( ప్రభాతవార్త)**

మూరుమూల గ్రామాల్లోని నివసించే ఆదివాసీ గిరిజనులకు గుక్కెడు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చే మిషన్ భగీరథ పథకం ఆదివాసీ గ్రామాలకు అందని దాక్షలాగే మిగిలింది.మండలంలోని మారుమూల చెన్నాపురం తిప్పాపురం గ్రామంలోని ఆదివాసీల త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు మిషన్ భగీరథ పథకం ద్వారా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకులు అలంకార ప్రాయంగానే మిగిలాయి.ఇక్కడ ఎన్నో నెలలుగా త్రాగునీరు రాక గిరిజనులు తీవ్ర అవస్తలు పడుతున్నారు.ఎండాకాలంలోను నీటి సరఫరా లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న తమ గోడు పట్టించుకోలేదని గిరిజనం వాపోయారు.

**పేరుకే ట్యాంక్ నిర్మాణాలు..**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రాష్ట్ర ప్రజలందరికీ పరిశుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టింది.దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల వద్ద గోదావరి నీటిని మోటార్ల ద్వారా పంపింగ్ చేసి అక్కడ నుండి ఆర్.కొత్తగూడెంలో నిర్మించిన సంప్ ద్వారా వివిధ గ్రామాలలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకులకు నీటిని ఎక్కించి అక్కడ నుండి గ్రామాలకు త్రాగునీటి సరఫరాను చేపడుతున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ప్రధాన గ్రామాలతోపాటు మారుమూల గ్రామాలలో నూ త్రాగునీటి సరఫరా సక్రమంగా జరగడంలేదని విమర్శలు ఉన్నాయి. చెన్నాపురం తిప్పాపురం గ్రామాలలో నిటి సరఫరా పూర్తిగా నిలిచిపొగా పెదముడిసిలేరు చిన ముడిసిలేరు బి.కొత్తూరు గ్రామాలలో నీటి సరఫరా తరచూ అంతరాయం కలుగుతుంది.నీటి సరఫరా లో జరుగుతున్న తీవ్రజాప్యం సంభందిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నిటి ఎద్దడి నెలకొంటుందని స్థానిక ప్రజలు వాపొతున్నారు.

**పనిచేయని చేతిపంపులు**

మండలంలోని చెన్నాపురం తిప్పాపురం గ్రామంలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాలో అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గిరిజనులు తమ దాహార్తిని తీర్చుకునేందుకు చేతిపంపులే దిక్కు అయ్యాయి.ఎండాకాలం సీజన్లలో నీళ్ల రాక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు కూడా అదే పరిస్థతి నెలకొందని అంటున్నారు. ఆయా గ్రామాలలో చేతిపంపులు ఉన్నా అవి నిరుపయోగంగా ఉన్నాయని గ్రామాలలో నెలకొన్ని ఇబ్బందులకు గుర్తించి మిషన్ భగీరథ త్రాగునీటిని సరఫరాలో ఏర్పడిన సమస్యను పరిష్కరించి త్రాగునీటిని సరఫరా పునరుద్ధరించాలని గిరిజనులు కోరుతున్నారు.

**సమస్య మా దృష్టికి రాలేదు..మిషన్ భగీరథ ఏఈ రాము**

చెన్నాపురం గ్రామంలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్నాయని తమ దృష్టికి రాలేదని గ్రామంలో నెలకొన్న మంచినీటి సరఫరాలో ఏర్పడిన సమస్యను గుర్తించి తక్షణమే నీటీ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.తిప్పాపురం గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నాయని గ్రామస్తుల త్రాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని బోరు వేయించడం జరిగిందని దాని ద్వారా ఓవర్ హెడ్ ట్యాంక్ నీళ్ల ఎక్కించి సమస్యను వారంలో పరిష్కరిస్తామని అన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్
భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364